


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 9 నవంబర్ 2025 | 16 పేజీలు


ఒడిశా, చత్తీస్‌ఘడ్ రెడ్ కారిడార్ ముఖ్య నేత సునీల్, ఆయన భార్యతో పాటు మరో ఐదుగురు ఆయుదాలతో

2లో



జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని 19రాష్ట్రాల పరిధిలో ఆపరేషన్ కగార్ పేరుతో 2024 జనవరి నుండి చేపట్టిన ఏరివేత కార్యక్రమంతో ఒక్కసారిగా ఒడిశా, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దులోని దండకారణ్యాలలో మావోయిస్టుల కార్యకలాపాలు పోలీసు భద్రత బలగాల కుంబింగ్‌లతో దండకారణ్యాలు అతలాకుతలం కావడం అనేక ఎన్‌కౌంటర్‌లలో కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ దండకారణ్యానికి చెందిన ఎస్‌జెడ్‌సి సభ్యులు, నక్సలైట్ సభ్యులు ఇప్పటికి వందలాది మంది ఎదురుకాల్పుల్లో మృత్యువాత పడడంతో ఆ పార్టీ ఎదురుకోలేని దెబ్బతో చెల్లాచెదురైపోయింది.

# లొంగుబాటు..

గరియాబంద్ డివిజన్‌లో.. పూర్తిస్థాయిలో మావోయిస్టుల ఏరివేత.. పోలీసుల చేతుల్లో దండకారణ్యం..

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత.. అధిక ధరలతో లబ్ధిదారులపై భారం..

ముందుకు సాగని ఇల్లా నిర్మాణాలు ..

ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న ఇండ్ల ముడి సరుకుల ధరలు..

ఇదే అదనుగా రేట్లు పెంచేస్తున్న కాంట్రాక్టర్లు.. ఇసుక ఉచితంగా అందించాలి

# ఇందిరమ్మ ఇదేందమ్మ

ఇల్లు కట్టుకునేది ఎలా అమ్మ..?




2లో

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు లబ్ధి చేకూరాలని ఉద్దేశంతో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నత్తనడకన సాగుతున్నాయి. ఇసుక కొరతతో మరోవైపు ఇబ్బందిగా పెంచిన ఇండ్ల ముడి సరుకులు, నిర్మాణ కాంట్రాక్టర్ల ధరల తో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగడం లేదు.

2లో

సర్కార్ దవాఖానకు



# డాక్టర్ డుమ్మా ?

డిప్యూటీ డిఎంహెచ్ఓ మాట బేఖాతరు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సైతం డుమ్మా

చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించని డాక్టర్ ఇష్టా రాజ్యాంగా విధులకు ఎగనామం పెడుతూ డుమ్మా కొడుతున్న వైనం శనివారం రోజున బట్టబ యలైంది. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండవలసినటువంటి డాక్టర్, సిబ్బంది ఇష్టా రాజ్యాంగా విధులకు గైర్హాజరవుతున్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల సందడి



2లో

# ఇందిరమ్మ ఇదేందమ్మ...

## ఇల్లు కట్టుకునేది ఎలా అమ్మ..?

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత ..
అధిక ధరలతో లబ్ధిదారులపై భారం..
ముందుకు సాగని ఇల్లా నిర్మాణాలు ..
ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న ఇండ్ల ముడి సరుకుల ధరలు..
ఇదే అదనుగా రేట్లు పెంచేస్తున్న ఇండ్ల కాంట్రాక్టర్లు..
ఇసుక ఉచితంగా అందించాలి

**బీర్ పూర్ ప్రభాత వార్త :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు లబ్ధి చేకూరాలని ఉద్దేశంతో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నత్తనడకన సాగుతున్నాయి. ఇసుక కొరతతో మరోవైపు ఇబ్బందిగా పెంచిన ఇండ్ల ముడి సరుకులు, నిర్మాణ కాంట్రాక్టర్ల ధరల తో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగడం లేదు.

### ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత..

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను ఇవ్వాలని అధికారులను ఆదేశించిన మండలంలో ఇసుకరీచులు లేకపోవడం వల్ల మండలంలో సీఎం ఆదేశాలు అమలు కావడం లేదు. గోదావరి తీర ప్రాంత గ్రామాలైనప్పటికీ ప్రభుత్వం ద్వారా ఇసుక ఉచితంగా అందక పోగ ఇసుక ధరలు అమాంతం పెంచేశారని లబ్ధిదారులు తెలుపుతున్నారు.

### అధిక ధరలతో లబ్ధిదారుల పై భారం..

మండలంలో గోదావరి తీరం అన్ని గ్రామాలకు దగ్గరగా ఉన్నప్పటికీ ఇసుక ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందకపోగా ఇబ్బడి ముబ్బడిగా ఇసుక ధరలను పెంచేసారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభానికి ముందు మండలంలో ఇసుకను పక్క మండలం గ్రామాలు గోదావరి తీర గ్రామాల నుండి ట్రాక్టర్ డబ్బా కు 1500 నుండి 1800 వరకు తీసుకునేవారు. కానీ ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం తర్వాత గోదావరి నిండుగా ప్రవహించడం కారణంగా చూపి ఇసుక అక్రమంగా తరలించేందుకు అక్రమ దారులు ట్రాక్టర్ డబ్బాను 2500 నుండి 3000 వరకు రేట్లు పెంచేసారని దీంతో లబ్ధిదారులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని పేర్కొంటున్నారు.

### ఇసుకతో పాటు అమాంతం పెరుగుతున్న ఇండ్ల ముడి సరుకుల ధరలు..

గోదావరి వరదలు కారణం చూపి ఇసుక ధరలు అమాంతం పెంచితే ఇదే అదనుగా ఇండ్లకు సంబంధించిన ఇతర ముడి సరుకుల ధరలు, ఇలా నిర్మాణ కాంట్రాక్టర్లు కూడా అధిక ధరలు అమాంతం పెంచేశారని లబ్ధిదారులు తెలుపుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం కొంతమంది దళారులు అన్నిటికి రేట్లు పెంచేసి అధిక ధరలకు విక్రయిస్తూ కాసులు దండుకుంటున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు



ప్రారంభించినప్పటి నుండి ఇసుక మొదలుకొని సిమెంటు, స్టీల్, మేస్త్రిల రేటు, కూలీల రేటు, ఇలా అన్నిటికి ధరలు పెరగటంతో ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం ఎలా పూర్తి చేసేదని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

### బీర్పూర్ మండలానికి మంజూరైన ఇండ్లు ముందుకు సాగని ఇళ్ల నిర్మాణాలు..

బీర్పూర్ మండలానికి మొదటి విడతగా 431ఇల్లు మంజూరయ్యాయి. 335 ఇళ్లకు ఇప్పటివరకు అధికారులు ముగ్గు పోశారు. 40 ఇల్లు వివిధ కారణాలతో రద్దాయాయి. మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద చిత్ర వేణి గూడెం నీ ఎంపిక చేసి 76 ఇల్లు మంజూరు చేశారు. వీటిలో 34 ఇల్లు నిర్మాణంలో ఉండగా 28 మంది లబ్ధిదారులు ఇల్లు వద్దని చెప్పడంతో రద్దు చేశారు. మిగతా 14 మంది లబ్ధిదారులకు నోటీసులు జారీ చేశారు.

### ఇసుక,ఇండ్ల ముడి సరుకుల ధరలను అదుపు చేయాలి..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి పేదవారికి లబ్ధి చేకూరాలని ఉద్దేశంతో ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకం మండలంలో సక్సెస్ కావాలంటే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల బాధను ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఇబ్బడి ముబ్బడిగా పెంచుతున్న రేట్లపై స్పందించి ఇసుక ముడి సరుకుల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

### ధరలు పెరిగాయి.. దూట దామోదర్ (తుంగూర్).

ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే అన్ని రకాల నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగాయి. ప్రభుత్వం అందించే 5 లక్షల రూపాయలతో ఇలా నిర్మాణం పూర్తి కాదు. మరో రూపాయలు 5లక్షల నుండి10 లక్షలు వేచిస్తే కానీ ఇల్లు నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంది.

### సంతోషంగా ఉంది..బండారి సతీష్ (తుంగూరు).

ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు మంజూరు చేయడం సంతోషంగా ఉంది. ఇల్లు కట్టే సామాగ్రికి ధరలు అమాంతం పెరిగాయి. ఈ పథకం కింద ప్రభుత్వం ఇస్తున్న 5 లక్షల రూపాయలు ఎటూ సరిపోయేటట్టు లేవు. ఉచితంగా ఇసుకను అందజేసి ఇతర ముడి సరుకులు ధరలు తగ్గించాలి.

### సకాలంలో ఇల్లు ముగ్గులు పోసుకొని నిర్మాణం ప్రారంభించాలి. మండల ఎంపీడీవో భీమేష్.

ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ముగ్గులు పోసుకోవాలి. ఇప్పటివరకు ఇల్లు ముగ్గులు పోసుకొని వారిని ఒకటికి రెండుసార్లు కలిసి ఇంటి నిర్మాణం చేపట్టాలని ప్రోత్సహిస్తున్నాం. అయినా ముందుకు రాని లబ్ధిదారుల నుంచి రద్దు పత్రాలను స్వీకరిస్తున్నాం.



# సర్కార్ దవాఖానకు డాక్టర్ డుమ్మా ?

## డిప్యూటీ డిఎంహెచ్ఓ మాట బేఖాతరు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సైతం డుమ్మా

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించని డాక్టర్ ఇష్టా రాజ్యాంగా విధులకు ఎగనామం పెడుతూ డుమ్మా కొడుతున్న వైనం శనివారం రోజున బట్టబ యలైంది. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండవలసినటువంటి డాక్టర్, సిబ్బంది ఇష్టా రాజ్యాంగా విధులకు గైర్హాజరవుతున్నారు. శనివారం రోజునఉదయం తొమ్మిది గంటలకే వివిధ గ్రామాల నుండి చికిత్స నిమిత్తం వచ్చిన ప్రజలు 11 గంటల వరకు కూడా హాస్పిటల్ కు మెడికల్ ఆఫీసర్ ఇతర సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఇటీవల హాస్పిటల్ ను సందర్శించిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సమయపాలన పాటించని మెడికల్ ఆఫీసర్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులను ఉపేక్షించేది లేదని మరొకసారి సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం వహించినట్లయితే శాఖ పర చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కానీ అదే సంఘటన శనివారం రోజు మళ్లీ పునరావృత్తం అయింది. డిప్యూటీ డీఎం హెచ్ ఓ మాటలను మరొక్కసారి పెడ చెవిన పెట్టి బేఖాతరు చేశారు. మెడికల్ ఆఫీసర్, మెడికల్ సూపర్వైజర్ ల్యాబ్ టెక్నీషియన్ ఇతర సిబ్బంది



డ్యూటీలో లేకపోవడంతో ప్రజలు సైతం ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజల ఆరోగ్యం అంటే ఇంత చులకనగా నిర్లక్ష్యంగా చూస్తున్న టువంటి చిగురు మామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది పై వెంటనే శాఖా పర చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతు న్నారు. ఇక కేవలం ఇద్దరు స్టాఫ్ నర్సులు దీపిక, సుజాత లు మాత్రమే సకాలంలో విధుల్లో ఉండి వైద్య సేవల్ని అందిస్తున్నారని, కోతి, కుక్క కరిచిన వారికి వెంటనే ఇంజక్షన్ వేస్తున్నారని బాధితులు అంటున్నారు. ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విధుల్లో ఉండవలసిన మెడికల్ ఆఫీసర్, సిబ్బంది ఉండటం లేదని ప్రజలు వాపోతున్నారు.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల సందడి

**మల్యాల, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది, రెండవ శనివారం ఉద్యోగులకు విద్యార్థులకు సెలవు ఉండడంతో శ్రీ స్వామివారికి శ్రేష్టమైన శనివారం కలిసి రావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు కొండగట్టుకు తరలివచ్చారు, కొండపైన వై, జంక్షన్ ప్రాంతంలో వాహ నాల రద్దీతో పాటుగా ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిట లాడా యి, కాగా ఉదయాన్నే వచ్చిన భక్తులు పుష్కరినిలో స్నానం ఆచరించి శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు, వివిధ ప్రాంతాల నుండి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన భక్తులు కూడా శ్రీ స్వామివారిని దర్శిం చుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు, పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో శ్రీ స్వామివారి దర్శనానికి ఆలయ క్యూ లైన్లు రద్దీగా మారాయి,



# ఒడిశా, చత్తీస్‌ఘడ్ రెడ్ కారిడార్ ముఖ్య నేత సునీల్, ఆయన భార్యతో పాటు మరో ఐదుగురు ఆయుదాలతో లొంగుబాటు..

## గరియాబంద్ డివిజన్‌లో.. పూర్తిస్థాయిలో మావోయిస్టుల ఏరివేత.. పోలీసుల చేతుల్లో దండకారణ్యం..

మొదటిపేజీ తరువాయి

మావోయిస్టు కేంద్ర నాయకత్వంలో ఏర్పడిన వర్గపోరు చిలికి చిలికి గాలివానగా మారి కేంద్ర మావోయిస్టు పార్టీ ఆయా రాష్ట్రాల మావోయిస్టు పార్టీలకు సమాచారం లేకుండానే కేంద్ర కమిటీ సభ్యులు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోనుదాదా, తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్న, బండి ప్రకాష్, చంద్రన్నలతో పాటు సుమారు మూడు వందల మందికి పైగా మావోయిస్టులు లొంగిపోవడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. పార్టీలోని అగ్రనాయకత్వం వీళ్ల లొంగుబాట్లను తీవ్రంగా ఖండించినప్పటికి చత్తీస్‌ఘడ్ దండకారణ్యం నుండి లొంగుపాట్ల పరంపర ఇంక కొనసాగుతునే ఉంది. అందులో భాగంగానే శనివారం చత్తీస్‌ఘడ్ పోలీసుల ఎదుట ఒడిస్సా-చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలను కలిపే రెడ్ కారిడర్ గరియాబంద్ ఏరియా బాధ్యుడైన సునీల్ అలియాస్ జగ్గార్ సింగ్, ఆయన భార్య అరినాతో పాటు ఐదుగురు మావోయిస్టులు చత్తీస్‌ఘడ్ పోలీస్ ఉన్నతాది .కారుల ముందు ఆయుదాలతో లొంగిపోవడం మావోయిస్టు వర్గాలను ఆవేదనకు గురిచేసింది. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం లొంగిపోయే మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస కార్యక్రమాలు వారికి చేయుతనిస్తుండడంతో సునీల్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏడుగురు సభ్యులు పోలీసులకు లొంగిపోవడంతో గరియాబంద్ జిల్లాలో మావోయిస్టుల కార్యకలాపాలు పూర్తిగా తుడిచిపెట్టుకపోవడంతో ఆ ప్రాంతం పోలీసుల ఆదీనంలోకి వచ్చింది. సునీల్ 20సంవత్సరాల క్రితం హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రం జిల్లాలో తండాడ్ గ్రామానికి చెందిన సునీల్‌పై పార్టీలో 8లక్షల నగదు రివార్డు ఉంది. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో సునీల్ అనేక సంఘట నలలో చురుకుగా పాల్గొన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. గరియాబంద్- దమ్తారి-నువాపాడ డివిజన్ పరిధిలోని ఏరియా కమిటీకి చెందిన ఏరియా కమిటీలకు చెందిన ఏడుగురు మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోవడం విశేషం. వీరిలో ఉదంటి ఏరియా కమాండర్ సునీల్, అదే డివిజన్ కార్యదర్శి వ్యవహరించిన ఆయన భార్య ఆరినాలపై ఒక్కొక్కరిపై 8లక్షల రివార్డు వారివురికి అందజేసారు. లొంగిపోయిన మావోయిస్టులకు మొత్తం మందికి 37లక్షల నగదు రివార్డు అందజేసారు. హర్యానాలోని యమునా నగర్‌లో నిషేదిత మావోయిస్టు పార్టీ ఆర్గనైజేషన్ శివాలిక్ జనసం ఘర్ష్ మంచ్‌లో 2004లో మావోయిస్టు నెట్‌వర్క్‌లోని సునీల్ చేరినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ టీం ద్వారా ఢిల్లీలో కేంద్ర కమిటీ సభ్యులు లంక పాపిరెడ్డి, సుబ్రహ్మణ్యం వంటి సీనియర్ మావోయిస్టు సిద్దాంత కర్తలతో సునీల్‌కు పరిచయం ఏర్పడినట్లు పోలీసులు వెల్లడించారు. సునీల్ 2006, 2008లో రెండు సార్లు పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపిన విడుదలైన తర్వాత సునీల్ యధావిధిగా తన కార్యకలాపాలను ప్రారంభించి ఒడిశా, చత్తీస్‌ఘడ్ ప్రాంతంలో క్యాడర్‌ను బలోపేతం చేసినట్లు తెలిపారు. సునీల్ 2017లో మావోయిస్టు కార్యకలాపాలలో భాగంగా సినాపాలి ఏరియా కమిటీ సభ్యునిగా (ఎసిఎం)గా నియామకం అయిన తర్వాత సునీల్ గరియాబంద్‌ను సందర్శించినప్పుడు మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ గణపతి, కేంద్ర కమిటీ సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను, మరికొంత మంది అగ్రనాయకులతో దండకారణ్యంలో పనిచేసినట్లు పోలీసులు వెల్లడించారు. కుందరుగూరియా గ్రామంలో జరిగిన పోలీసుల ఎన్‌కౌంటర్ సునీల్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మావోయిస్టు అగ్రనేతలతో అనేక కీలకమైన సమవేశాలలో పాలుపంచుకున్న సునీల్ చత్తీస్‌ఘడ్ పోలీసులకు లొంగిపోవడం ఆ పార్టీకి పెద్ద నష్టంగానే చెబుతున్నారు. 2001 నుండి 2025 సంవత్సరం అక్టోబర్ నాటికి చత్తీస్‌ఘడ్ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7826 మంది మావోయిస్టులు ప్రభుత్వానికి లొంగిపోయినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఇంక లొంగుపాటు పర్వం 2026 మార్చి 31నాటికి ఎలా ముందుకు సాగుతుందో వేచి చూడాల్సిందే.


# క్రీడాల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు..మానకొండూర్ సిఐ.

### సంజివ్ అట్టహాసంగా ముగిసిన జోనల్ స్థాయి క్రీడాలు..

### ఛాంపియన్ షిప్ గా రుక్మాపూర్ సైనిక్ స్కూల్..

మానకొండూర్ ,ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు, క్రీడాల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మానకొండూర్ సిఐ. సంజీవ్ కుమార్ అన్నారు. (మానకొండూర్) దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం లో నిర్వహించిన 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు మూడు రోజుల పాటు అట్టహాసంగా కొనసాగుతూ శనివారం క్రీడాలు ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మానకొండూర్ సీఐ బి. సంజీవ్, డిప్యూటీ డైరెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నాగైలేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ సంజీవ్ మాట్లాడుతూ క్రీడలు దేహాదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయన్నారు. క్రీడలను కేవలం పోటీలప్పుడే కాకుండా నిత్యం ఏదో ఒక క్రీడ ఆడాలని చెప్పారు. క్రీడలలో గెలుపొందిన సర్టిఫికెట్స్ ఉద్యోగాలలో కీలకమని అన్నారు. క్రీడలు మానసిక వైకల్యాలను కూడా దూరం చేస్తాయన్నారు. తను కూడ కోహెడ ,రుక్మాపూర్ గురుకుల పాఠశాలలో నే కష్టపడి చదువుకోని పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం జరిగిందన్నారు. తను చదువుకున్న రోజుల్లో గురుకులాలలో సరైన వసతులు లేక ఎంతో ఇబ్బందులు పడ్డామని తెలిపారు. కష్టాన్ని ఓర్చుకుంటూ చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టడంతోనే చదువుకున్న గురుకులాలకే అధికారిగా రావడం జరిగిందని, తమకు చదువు చెప్పిన గురువుల సమక్షంలో జోనల్ సాయి క్రీడాలకు అతిథిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నారు. గురుకుల విద్యాలయంలో చదువుతోపాటు క్రీడాలకు ప్రభుత్వం ప్రోత్స హిస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగవ చ్చున్నారు. కష్టపడి చదువుకుంటే భవిష్యత్తు గొప్పగా ఉంటుందన్నారు. రాజన్న సిరిసిల్ల జోన్3 జోనల్ స్థాయి 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలో జోనల్ లెవెల్ ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ గా రుక్మాపూర్ సైనిక్ స్కూల్ బహుమతి గెలుపొందారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర ౦మంలో డి సి ఓ, ప్రిన్సిపాల్ గోలి జగన్నాధం, జమ్మికుంట ప్రిన్సిపాల్ లచ్చయ్య, వెంకట్రాంరెడ్డి, ఉదయ్ కుమార్, సతీష్ , వైస్ ప్రిన్సిపాల్స్ కొమురయ్య, రేణుక, సూపరింటెండెంట్ జి. శ్రీనివాస్, రమేశ్ , పిడి ఓవర్ అల్ ఇంచార్జి, జి. అరవింద్, పి. ఇ. టి లు ప్రవీణ్,శివ, శేఖర్ లు పాల్గొన్నారు.





## జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు వేడుకలు...

### ముఖ్యఅతిథిగా జాయింట్ సెక్రెటరీ శ్యాంప్రసాద్ లాల్.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

నవంబర్ 8కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక మహాత్మాజ్యోతి రావు పూలే బాలికల గురుకుల కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ డా.పి సరిత అధ్యక్షతన 3 రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి (అండర్17) క్రీడా పోటీల ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ జాయింట్ సెక్రెటరీ శ్యాంప్రసాద్ లాల్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ. .ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ పాఠశాలల విద్యార్థినిలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షి ంచారు. క్రీడల్లో చురుకుగా పాల్గొనడం వలన వారికి శారీరక,మానసిక ఆరోగ్యాన్నిస్తుంది. కావున ప్రతి విద్యార్థి ఆటలపై ఆసక్తి కనబరిచి ఉన్నత స్థాయి కి ఎదగాలి. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని పట్టుదలతో గెలుపు లక్ష్యాన్ని సాధించి, పాఠశాలకు, తల్లిదం డ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. అనంత రం క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మంలో తిమ్మాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ డా. పి సరిత, మానకొండూరు పాఠశాల ప్రిన్సిపాల్ లావీణ, సిరిసిల్ల పాఠశాల ప్రిన్సిపాల్ సుస్మిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పీటీలు, విద్యార్థినీలు, తదితరులు పాల్గొ న్నారు.



## ఉమ్మడి జిల్లాలో న్యాయమూర్తుల బదిలీలు

కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఏడుగురు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ హైకోర్టు రిజిస్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానం న్యాయమూర్తి జె విక్రమ్, సిరిసిల్ల మహిళా కోర్టు న్యాయమూర్తి పుష్పలతను బదిలీ చేయగా వారి స్థానంలో ఎవరిని నియమించలేదు. సీనియర్ సివిల్ జడ్జిలకు పదోన్నతిలో భాగంగా కరీంనగర్ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి ఆర్ శ్రీలేఖ,కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ లను బదిలీ చేయగా వారి స్థానాల్లో ఎవరి నియామకం జరపలేదు. పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్నరాణిని అక్కడే పోక్సో కోర్టు న్యాయమూర్తిగా బదిలీపై నియామకం చేసారు. పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జ్ బి.శ్రీనివాసులను చేవెళ్ల అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. సిరిసిల్ల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి రాధిక జేష్వాలను అక్కడే ఫోక్సో కోర్టుకు బదిలీపై నియామకం జరిపారు.

## స్కూటీలో భయంభయం....!

### -- పెట్రోల్ ట్యాంక్ కింద నాగుపాము

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో హనుమాన్ దేవాలయ సమీపంలో శనివారం రోడ్డు పై పార్క్ చేసిన స్కూటీ లో నాగు పాము దూరింది. స్కూటీ లో పాము ఉన్న విషయాన్ని గమనించిన పరిసర వాసులు స్కూటీ యజమానికి సమాచారం ఇచ్చారు. యజమాని వచ్చి ఎంత వెతికినా స్కూటీ లోకి వెళ్లిన పాము కనిపించకపోవడంతో స్కూటీ స్పేర్ పార్ట్స్ విప్పుతుండగా పెట్రోల్ ట్యాంక్ కింద ఉన్న పామును గుర్తించి బయటకు తీసి ఊరి చివర వదిలి పెట్టారు. ఎవరికి అపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరి



## నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో.. ఇద్దరు మాజీ సర్పంచుల హఠాన్మరణం..

### హుజురాబాద్, జమ్మికుంటలో విషాధచాయలు..,

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో శనివారం రెండు గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. హుజురాబాద్ మండలం





పోతిరెడ్డి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లోయర్ మ్యానేర్ డ్యాం నీటి సంఘాల డిస్టూబ్యూటర్ కమిటీ మాజీ అధ్యక్షులు చొల్లేటి కిషన్‌రెడ్డి (53) శుక్రవారం రాత్రి ఒక వివాహ ఊరేగింపు వేడకల్లో పాల్గొంటుండగా ఒక్కసారిగా గుండెపోటుతో హఠాన్మరణానికి గురైయ్యాడు. కిషన్‌రెడ్డి హుజురాబాద్ పట్టణంలో నివాసం ఉంటున్నాడు. నీటి సంఘాల మాజీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి మృతి చెందాడన్న వార్త దావనంలా వ్యాపించడంతో పోతిరెడ్డిపేట గ్రామానికి మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ ఎంపిపి ఆయన భార్య సరోజని దేవి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ కార్యదర్శి బండి శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, కిషన్‌రెడ్డి మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంఘటనతో హుజురాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి రాజకీయ పార్టీలకు చెందని వందలాది మంది నాయకులు పోతిరెడ్డిపేట గ్రామానికి చేరుకుని కిషన్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు అంతిమ యాత్రలో పాడె మోసారు. స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో హజరై కన్నీటి వీడ్కోలు పలికారు. పోతిరెడ్డి పేట గ్రామంతో పాటు హుజురాబాద్ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**జమ్మికుంటలో..**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన వజ్ర కృష్ణమూర్తి (73) మడిపల్లి గ్రామానికి ఐదు సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్‌గా సేవలందించారు. అడ్తివ్యాపారిగా జమ్మికుంటలో స్థిరపడిన వజ్ర కృష్ణమూర్తి శుక్రవారం రాత్రి జమ్మికుంటలోని దుర్గకాలనీలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే ఆకస్మిక మృతి చెందాడు. కృష్ణమూర్తి మరణవార్త విన్న మడిపల్లి గ్రామ ప్రజలు, జమ్మికుంట పట్టణ ప్రజలు వందల సంఖ్యలో తరలివచ్చి ఆయన పార్థీవదేహంపై పాలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారయణరావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, జమ్మికుంట మాజీ సర్పంచులు పొనగంటి మల్లయ్య, ఎర్రం రాజు సురేందర్‌రాజు, బుర్ర కుమార్, సదానందం, అశోక్‌లతో పాటు మిత్రులు, స్నేహితులు కృష్ణమూర్తి కడసారి చూపు కోసం నివాళులు అర్పించారు. వజ్ర కృష్ణమూర్తి మరణంతో అటు మడిపల్లి గ్రామం, ఇటు జమ్మికుంటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఆల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ సభలను జయప్రదం చేయండి




**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**
దేశ వ్యాప్తంగా బీడి పరిశ్రమలలో పనిచేసే బీడీ కార్మికులు టేకదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకు వేములవాడ పట్టణంలో ఈనెల 29న జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని శ్రీ సి ప్రభాకర్ భవన్ లో బీడీ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నేత సుతారి రాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సమస్యల పరిష్కరించడం లేదన్నారు. ప్రధానంగా 14 రాష్ట్రాలలో ఈ బీడీ పరిశ్రమ నెలకొని ఉందని దాదాపు బీడీ పరిశ్రమ ఆనుకొని తంబాకు పండించే రైతులు తునికాకు తెంపే కూలీలు ఎగుమతి దిగుమతి చేసే హామలీలు బీడి చుట్టే ఉపాధి పొందే బీడీ కార్మికులు దేశవ్యాప్తంగా 70 లక్షల మంది ఆధారపడి ఉన్నారన్నారు. ఈ బీడీ కార్మికులకు రాష్ట్రాల వారిగా వేతనాలు ఎక్కువ తక్కువ తేడాలు ఉన్నాయని, దేశవ్యాప్తంగా ఒకే వేతనం 300 రూపాయలు నిర్ణయించాలన్నారు. బీడీ పరిశ్రమలో కాంట్రాక్టు పద్ధతి రద్దుచేసి జాతి కంపెనీలు నడవాలన్నారు గ్రాట్యూటీ కార్మికులకు చెల్లించవలసిన బీడీ కార్మికులకు నెలకు 26 రోజుల పని కల్పించి మంచి తునికాకు సరఫరా చేయాలని, బీడీ కార్మిక సంక్షేమ మండలి ద్వారా సంక్షేమ పథకాలు యధావిధిగా అమలు జరపాలని కోరారు. ఈపీఎఫ్ఓ సంస్థ ద్వారా పిఎఫ్ పొందిన బీడీ కార్మికులకు పదవి విరమణ తర్వాత కేంద్ర ఉద్యోగ భవిష్య నిధి ద్వారా కనీస పెన్షన్ 1000రూపాయలు నుండి 5000 వరకు పెంచాలన్నారు. ప్రతి నెల వారిగా పొందే కూలీ డబ్బులు బ్యాంకు ఖాతా ద్వారా కాక గతంలో బీడీ కంపెనీ నుండి కార్మికులకు చేతికి అందే విధంగా పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 2014లోని కట్ ఆఫ్ తేదీన ఎత్తివేసి ఇలాంటి ఆంక్ష లేకుండా 2016 రూపాయలు జీవన భృతిని రూ. 4 పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం సభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బీడి కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి మోలానా , జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత , జిల్లా ఉపాధ్యక్షులు మరియు సహాయ కార్యదర్శి ఎన్నం రాదా మునుగూరు హనుమంతు , వెన్న మహేష్, కిరణ్ ,శ్రీ గాదదేవదాస్,కోశాధికారి ఎండి ముక్రం, నాయకులు ఎండి అలీ ,అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి జన్మదిన వేడుకల్లో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొని, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశలు ఆకాంక్షలకు ప్రత్యేకంగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం స్వీట్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని, అభివృద్ధి సంక్షేమం నిబద్ధత పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని, అందులో భాగంగానే గత పది సంవత్సరాలుగా ఎదురుచూసిన నూతన రేషన్ కార్డుల ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని అందులో భాగంగానే ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గానికి సుమారు 3500 ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏంబేరి సత్య నారాయణ, మ్యాకల నర్సయ్య, చిట్పల్లి రంజిత్ గుప్తా,పుప్పాల ప్రభాకర్, ఎతిరాజం నర్సయ్య, గోడికె రాములు, తేద్దు విజయ్, చిట్యాల లక్ష్మీ నారాయణ, నవీన్,ఆయుబ్,నవీన్, నవీద్, సంగ లింగం, సరికల్ల నరేష్, పుల్లూరు వెంకటేష్ గౌడ్, రాజోజి భూమయ్య, గడ్డం వెంకటేష్ గౌడ్, పోతగంటి శంకర్ గౌడ్, హరీష్ రాంచందర్ రావు, చిలువేరి విజయ్, నేమూరి భూమయ్య, పెండం సురేష్, మ్యాదరి లక్ష్మణ్, దువ్వాక అరుణ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్

**కోరుట్ల, ప్రభాతవార్త :** భారతదేశ ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లో నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కసుల్ల పావని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులను పరస్పర అవగాహనతో రాజీ కుదుర్చుకొని పరిష్కరించుకోవాలని సూచించారు. కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ కోరుట్ల కోర్టు పరిధిలో ఉన్న కక్షిదారులు అందరు నవంబర్ 15న జరిగే స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని, తమ రాజీ కుదుర్చుకొనదగిన కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా కుదిరిన రాజీ తీర్పులు తుది నిర్ణయాలుగా పరిగణించబడతాయి. వాటిపై అప్పీలు చేసుకునే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ట్రెజరర్ చింతకింది ప్రేమ్, ఏజీపీ గోనే రాజేష్ ఖన్నా, స్పోర్ట్స్ సెక్రటరీ సుతారి నవీన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడకుంట్ల సదశివ రాజు, చాప వందన, మీడియేటర్లు రమణమూర్తి, సత్యార్త ప్రకాష్, సి.ఎస్.ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో కొండాపూర్ వ్యక్తి మృతి

**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలం లోని కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం భీమారం నుండి కొండాపూర్ మంగళ వారం సాయంత్రం వస్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న రంగు శ్రీనివాస్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ ను అతివేగంగా, అజాగ్రత్తగా, నిరక్ష్యంగా నడిపి ఆటోను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ అనుమల్ల గంగాధర్ (55) కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. మృతుని భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. మృతునికి ఒక కొడుకు, ఒక కూతురు వున్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయము లో ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఆలయంలో పూజలు నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, చిట్యాల పద్మ, పూజారి బీర్ణంది నర్సింహా చారి, ఏవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెళ్ళి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

**మేడిపల్లి, ప్రభాతవార్త:**




మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు అరగంటలోపే గుర్తించి ఆమెకు తిరిగి అప్పగించారు. పోలీసులు చూపిన ఈ తక్షణ స్పందన పై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే వేములవాడ పట్టణానికి చెందిన మీనా అనే యువతి మేడిపల్లి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌కు వస్తుండగా, మార్గమధ్యంలో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుంది. వెంటనే ఆమె మేడిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి, ఏఎస్ఐ శంకరయ్య కు ఫిర్యాదు చేసింది. యువతి ఆందోళనను గమనించిన ఏఎస్ఐ శంకరయ్య ఆలస్యం చేయకుండా, సాంకేతిక పరిజ్ఞానాన్ని, స్థానిక సమాచారాన్ని ఉపయోగించి వేగంగా గాలింపు చర్యలు చేపట్టారు. కేవలం కొద్దిసేపట్లోనే మీనా పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి, సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. పోగొట్టుకున్న ఫోన్‌ను ఏఎస్ఐ శంకరయ్య చేతుల మీదుగా తిరిగి అందుకున్న మీనా ఏఎస్ఐ శంకరయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సేవా మార్గంలో స్ఫూరి శ్రీపతి శ్రీనివాస్



**మేడిపల్లి, ప్రభాతవార్త :**
కలి కాలంలో మానవత్వం మసక బారుతున్న ఈ రోజుల్లో తన తండ్రి జ్ఞాపకార్థం సేవా మార్గాన్నే జీవిత ద్యేయంగా మార్చుకున్న యువకుడు శ్రీపతి శ్రీనివాస్. తండ్రిని కోల్పో వడంతో కలిగిన లోటును మానవసేవ ద్వారా నింపాలనే సంకల్పంతో ఆయన ప్రారంభించిన సేవా యాత్ర ఇప్పుడు అనేక మందికి స్ఫూర్తి గా నిలుస్తున్నది. ప్రస్తుతానికి ముంబాయిలో నివాసముందే శ్రీను స్వయంకృషి సేవాసంస్థ సభ్యుడిగా పనిచేస్తూ తన ఊరిలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి దహనసంస్కారాల నిమిత్తం తనవంతు ఆర్థిక సహాయంగా రూ.5వేలు సహాయం అందిస్తున్నాడు. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి చేయూత నివ్వడంలో ఆయన ముందుటాడు. ఈ గ్రామంలో ఎన్నో కుటుంబాలకు బలమైన అండగా నిలిచి,తండ్రి చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలనే సంకల్పంతో పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. తెలంగాణ నుండి ఉపాధికోసం ముంబయి వెళ్తున్న ప్రయాణికుల సమస్యల్ని గమనించి రైలు ప్రయాణ సమయాలు మెరుగు పరిచేలా ప్రభుత్వ విప్ ద్వారాముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాడు. ఈ చర్యతో అనేక కుటుంబాలకు ప్రయాణంలో సౌకర్యం లభించునుంది. ఊరిలో తన విద్యాభ్యాసానికి కృతజ్ఞతగాతాను చదువుకున్న పాఠశాలకు ఎదో చెయ్యాలని జిల్లా పరిషత్ హై స్కూల్, ఎస్సి కాలనీ లో వున్న స్కూల్, ప్రైమరి స్కూళ్లకు దివాంగుల మూత్రశాల, సౌండ్ సిస్టమ్. ప్రహరీగోడ నిర్మాణం, మెయిన్ గేట్స్ ఇలా చాలా వాటికీ రూ.4 లక్షల వరకు తోటివిద్యార్థులతో కలిసి సహాయ మందించాడు. పాఠశాల అభివృద్ధిలో తనవంతు సహాయం అందించడమే కాదు, ఇతరులను కూడా ఆ మార్గంలో నడిచేలా ప్రేరేపిస్తున్నాడు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**కోరుట్ల, ప్రభాతవార్త :**మండలంలోని ఐలాపూర్ నుండి కోరుట్ల పట్టణానికి గంజాయి అమ్ముటకు వస్తున్న యువకుని కోరుట్ల ఎస్సై చిరంజీవి శనివారం పట్టు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలాపూర్ నుండి కోరుట్ల కు గంజాయి విక్రయించేందుకు వస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో ఇద్దరు వీఆర్ఏల సమక్షంలో కోరుట్లలోని ఐలాపూర్ రోడ్ లో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ వాహన తనిఖీల్లో భాగంగా ఐలాపూర్ గ్రామానికి చెందిన నల్ల విశాల్ అనే వ్యక్తి స్కూటీపై కోరుట్ల పట్టణానికి వెళుతుండగా అట్టి వ్యక్తిని ఆపి అతని వాహనాన్ని తనిఖీ చేయగా, ఆయన వద్ద 100 గ్రాముల గంజాయి స్వాధీనపరచుకొని, వ్యక్తి ని అదుపులోకి తీసుకొని, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. సీజ్ చేయనైనది. నల్ల విశాల్ కు గంజాయ్ అమ్మిన వ్యక్తి పరారీలో ఉండగా ఆయనపై కేసు నమోదు చేసినట్టు వివరించారు.

# ఐలయ్య కుటుంబానికి ఉపాధ్యాయులు, ఎస్టియూ సంఘం చేయూత

**ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని వినతి**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 26 న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణకు హాజరైన సందర్భంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించడం జరిగింది . ఈ సందర్భంగా నిరుపేద నేపథ్యం ఉన్న ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం తమ వంతు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. మండల ఉపాధ్యాయులు రూపాయలు 70 వేయిల రూపాయలు, జిల్లా పరిషత్ నామాపూర్ ఉపాధ్యాయులు 50 వేలు, జిల్లాలోని తెలుగు పండితులు ఒక లక్షా రూపాయలు, తాజాగా స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్టియు) సంఘ సభ్యులు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ , పాలెపు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనందున ఎన్నికల ఎక్స్ గ్రేషియా ( పరిహారం) మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్లు మచ్చ శంకర్, రాష్ట్ర కార్యదర్శి సీర్గంచ రవీందర్, పెగడపల్లి , ఎండపల్లి మండలాల అధ్యక్షులు అందే కిరణ్ కుమార్, గాలెటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా నాయకులు ప్రవీణ్, ఉన్నారు. మరణించిన ఉపాధ్యాయుడుఐలయ్య కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు..

# సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ ముందంజ

**రేవంత్ రెడ్డి పాలన లో రాష్ట్రం అభివృద్ధి**

**అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి**

**రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పాలన దేశానికే ఆదర్శం**

**రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలీ**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**ఇందిరాభవన్ లో ఘనంగా సీఏం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.**

**కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉన్నదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శనివారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు అని కొనియాడారు. ఎన్నికల హామీలు అమలు చేస్తూ, అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. జీవన్ రెడ్డి నిబద్ధత, నిజాయితీ అందరికీ ఆదర్శప్రాయం..జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గౌరవం కల్పించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ప్రజల పక్షం ఉండాలని సూచిస్తూ.. అందరిని ముందుకు నడుపుతున్నారు. అనంతరం మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూసీఎం రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాక్షి ంచారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని యూపీఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పని చేసినా, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేదు అన్నారురేవంత్ రెడ్డి పీ సి సీ అధ్యక్షుడుగా ప్రజల్లో విశ్వాసం నింపి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు అన్నారుఅతి చిన్న వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు అన్నారుమహిళలకు ఏవిధమైన ఆంక్షలు లేకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. అన్నారు నిరుపేద కుటుంబానికి అండగా నిలిచేందుకు సిలిండర్ 500 లకే అందిస్తున్నారు అన్నారుదివంగత ముఖ్యంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డివ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తే, రేవంత్ రెడ్డి గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారు అన్నారురాష్ట్రంలో 75 శాతం ప్రజలు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ను సద్వినియోగం చేసుకుంటున్నారు ఉన్నారుదశాబ్ద కాలంగా కనుమరుగైన గృహ నిర్మాణ సంస్థకు జీవం పోశారు అని పేర్కొన్నారుసీఏం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తున్నారు అన్నారుదేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచేలాసామాజిక వెనకబాటుతనానికి గురి అవుతున్న రిజర్వేషన్ కల్పించడమే లక్ష్యంగా బీసీలకు రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసి, రిజర్వేషన్ అమలు కోసం కృషి చేశారు అన్నారురైతులకు రైతు భరోసా అందిస్తూ, పంటలకు మద్దతు ధర, బోనస్ కల్పిస్తూ అండగా నిలుస్తున్నారు.మొక్కజొన్న క్వింటాల్ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారుఅర్హులకు రేషన్ కార్డులు అందిస్తూ, సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. అన్నారురాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా అందరూ ముందుకు సాగాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బండ శంకర్, కళ్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, గాజంగి నందయ్య, కొంద్ర జగన్, రమేష్ రావు, తాటిపర్తి విజయ లక్ష్మీ ద్ర దేవేందర్ రెడ్డి, అనుమల్ల జయశ్రీ, పుప్పాల అశోక్, చందా రాధాకృష్ణ, పిప్పరి అనిత, బీరం రాజేష్, నేహాల్, మున్నా, మొగిలి, గంగాధర్, ఎలిగేటి నర్సయ్య, చాంద్ పాషా, గుండా మధు, నక్క జీవన్, బొల్లి శేఖర్, శీలం సురేందర్, రజనీకాంత్, జలంధర్, వేణు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని ఎల్.కే. అద్వానీ జన్మదిన వేడుకలు



జగిత్యాల టౌన్ ప్రబాధ వార్త.. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తాలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో బిజెపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్.కే. అద్వానీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సి స్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్ నరేందుల శ్రీనివాస్ ,వేముల దేవరాజం ,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బాశెట్టి ప్రభాకర్ ,గాదాసు భూమన్న, కొత్తకొం!!డ బాలన్న, చిలుక రాజన్న, రాయికల్ రామచంద్రం ,ఆర్ఎస్ఎస్ వీరన్న, ఎడుముల వెంకటరెడ్డి సిరిపురం గంగారామ్ , మల్యాల గంగాధర్ ,విటల్ గణపతి నరేందర్ రాజు ,పెద్దన్న పులి శ్రీధర్, కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షుడు గండ్ర ప్రసాద్ రావు ,కొండబత్తిని గంగాధర్ ,నందగిరి నరసయ్య ,గట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు

# కొడిమ్యాలలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగడి బజార్ ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి దీర్ఘాయుష్షు ప్రజా సేవలో మరింత శక్తి సిద్ధించాలని ఆకాంక్షి ంచారు. మాజీ కేడీసీసీబీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, నాయకులు కడారి మల్లేశం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్ గౌడ్, ముమ్మాడి స్వామి, ధూమాల నరసయ్య, వడ్లకొండ హనుమన్లు, కోలాపురం రమేష్, బర్ల లింగయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా జగిత్యాల పురాణిపేట ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాలకు అత్యధిక నిధులు 62.50 కోట్ల నిధులు మంజూరు.రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు.రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయం క్రీడలు పరిశ్రమలు సాంకేతికత అభివృద్ధి కి కృషి చేస్తున్నారు.ప్రజా పాలన తో ప్రజల మన్ననలు పొందారు.గురుకుల విద్యారులకు 40 శాతం డైట్ చార్జీలు పెంచడం తో నాణ్యమైన భోజనం .జగిత్యాల అభివృది లో సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి గారికిజగిత్యాల నియోజకవర్గం ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా సేవలో ఉండాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కొత్త ప్రతాప్ గంగాధర్ బాలే శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ అద్వాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎల్లారెడ్డి గూడ లో జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ఎన్నికల ప్రచారం సందర్భంగా మహిళలతో కలిసి సమీక్ష సమావేశంలో హాజరైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మానకొండూరు మాజీ ఎమ్మెల్యే అరెపెల్లి మోహన్ గారు, కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, గారితో కలిసి సమీక్ష సమావేశంలో హాజరైన జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్ధికి శనివారం ప్రచారం నిర్వహించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు తో కలిసి శ్రీనగర్ కాలని, ఇంజనీర్స్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులు యోగేష్ పటేల్, దుర్గేష్, గౌస్ బేగ్, ఆజమ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యం

కల్వకుంట్ల సుజిత్ రావు



**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శనివారం హిమంగూడలో మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి తన ప్రధాన అనుచరులతో కలసి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ముస్లిం మత పెద్ద ను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు కాంగ్రెస్ సీనియర్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబుద్దిన్ పాష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాశి బాగ్ హనుమాన్ ఆలయంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న శంకర్

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



కాశి బాగ్ హనుమాన్ ఆలయంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బిసి రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్ శనివారం ఆలయంలో అధ్యక్షులు దొంతుల లక్ష్మణ్ ను కలిసి శాశ్వత చెందా రుసుము 10 వేలు అధ్యక్షులకు అందించి శాశ్వత సభ్యత్వం నమోదు చేయించుకున్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ... భక్తితో పాటు సేవా గుణ కార్యక్రమాలలో పాల్గొని సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు మనకు కల్పించినందున సేవా మార్గంలో నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గూండా గణేష్, గంగోని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి పిసిసి నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కోసి మిఠాయిల పంచి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల పాలలో గత ప్రభుత్వం



చేయని సంక్షేమ, అభివృద్ధి పథకాలను పేద ప్రజలకు అందే విధంగా చొరవ తీసుకొని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ, ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ రైతులకు సబ్సిడీపై పరికరాలను మరియు పంటకు గిట్టుబాటు ధర బోనస్ ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనం అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు ఖమ్మం నాగరాజు, పుప్పాల శంకర్, సంధిల మల్లేష్, అలియాస్ బన్నీ ఏషాల రాజశేఖర్ రెడ్డి, గౌడ సంఘం ప్రతినిధి పాకాల మహేష్ గౌడ్,మేడిపల్లి మాజీ సర్పంచ్ తనయుడు అవుట్ల రాహుల్, దొమ్మాటి అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై విగ్రహాలకు వినతి పత్రము

మల్లాపూర్ ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రం లోని కొత్త బస్ స్టాండ్ లోని సమస్యల గురించి ఏనుగు వెంకట్ రెడ్డి అనే యువకుడు సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని శనివారం తెలంగాణ తల్లి, జ్యోతిరావు పూలే విగ్రహాల కు వినతి పత్రం ఇచ్చి సోషల్ మీడియా లో పోస్ట్ చేసారు. మండల కేంద్రం లో కొత్త బస్ స్టాండ్ లో తాగు నీటి సౌకర్యము, మరుగు దొడ్లు, విద్యుత్తు సౌకర్యము లేక గత కొన్ని సంవత్స రాలుగా మల్లాపూర్ గ్రామస్థులకు, చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చి, వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బస్ స్టాండ్ లోని సమస్య లు తీర్చాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి ఎలాంటి పదవి లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని 13వ వార్డు కిషన్ నగర్ కాలనీని శుక్రవారం రాత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించారు. కాగా కాలనీవాసులు ఆయనకు అభివృద్ధి పనులపై కాలనీ సొసైటీ సభ్యులు,మహిళలు వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ..కాలనీ వాసుల సమస్యలపై అభివృద్ధి పనులపై వినతి పత్రం అందించడం జరిగిందని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందిస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, కాలనీ సొసైటీ అధ్యక్షులు తోట ప్రవీణ్, కొమ్ముల సంతోష్ రెడ్డి, తోట ప్రసాద్, సాంబారి శ్రీనివాస్, చంద్రగిరి రమేష్, చొప్పరి శ్రీనివాస్, శంకర్, రమేష్,శ్రీకాంత్,రమణ చారి,రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## జూబ్లీహిల్స్ ఎలక్షన్‌లో నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యం

టీపీసీసీ డెలిగేట్ మెంబర్ సుజిత్ రావు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజితరావు పేర్కొన్నారు. శనివారం జూబ్లీహిల్స్ లోనీ హిమంగూడ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెంట ప్రచారంలో పాల్గొన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం ముస్లిం మత పెద్దలను కలిసినట్లు సుజిత్ రావు స్థానిక విలేకరులతో తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని, నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ముస్లిం మత పెద్దలను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. సుజిత్ రావు వెంట మెట్ పల్లి మైనార్టీ నాయకులు కుతుబుద్దిన్ పాషా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు వాకిటి సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వివాహానికి హాజరైన బిజెపి నేతలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణారెడ్డి (దాము) సోదరుడు హైదరాబాదులో సంజన బిల్డర్స్ అధినేత తుమ్మల శ్రీనివాస్ రెడ్డి కూతురు సంజన వివాహానికి మెట్ పల్లి పట్టణానికి చెందిన బిజెపి నేతలు శనివారం హాజరయ్యారు. నూతన దంపతులను గజమాలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇల్లెందు ల కృష్ణమాచారి, నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గడ్డం రాజిరెడ్డి, జిల్లా నాయకులు బత్తిని శంకర్ గౌడ్, బండి శంకర్, పెద్దాపూర్ గంగాధర్, కొండ్లేపు శ్రీనివాస్, మార్గం గణేష్, కెఆర్ గణేష్ పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ లో డిప్యూటీ సీఎంతో కలిసి ప్రచారం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క శనివారం జూబ్లీహిల్స్ లో ప్రచారం నిర్వహించారు. డిప్యూటీ సీఎం వెంట టిపిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు, మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ లు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ స్థానిక విలేకరులతో తెలిపారు.



## పుస్తె మట్టెల పంపిణీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



కరీంనగర్ డైరీ పాలకేంద్రం ఆధ్వర్యంలో వివాహ మహోత్సవానికి శనివారం పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల లక్ష్మి , రమేష్ దంపతుల కూతురు వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు. కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు గంట రమేష్, డైరెక్టర్లు గంట శ్రీనివాస్, కొకటి నరసింహులు, కలకుంట్ల ముత్యంరావు, ప్రధాన కార్యదర్శి కార్తీక్ సలహాదారు గోగు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్త్ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నిండు,నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,పొన్నాల పరుశురాములు, పెద్దూరు తిరుపతి,జలంధర్ రెడ్డి,మహేందర్, బాబోలి,సుద్దాల కర్ణాకర్,గణాధి కిషన్,ఆసాని సత్యనారాయణ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## చీర్లవంచలో సీఎం బర్త్ డే వేడుకలు

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు,నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఈ నెల11న కబడ్డీ ఎంపిక పోటీలు

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈ నెల 11న జూనియర్ బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ మరియు ఎంపిక పోటీలు జరుగనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, తిరుపతి తెలిపారు.మండలములోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోజరిగే పోటీలకు పాల్గొనే క్రీడాకారులు18/01/2006 తర్వాత జన్మించి ఉండాలన్నారు.బాలికల 65కేజీలు,బాలురు75 కేజీ ల బరువు దాటకూడదని సూచించారు.ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు డిసెంబర్ లోమహబూబ్ నగర్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త*



: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేడుకలను ఘనంగా నిర్వహించారు .శని వారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవ చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి శ్రమించేందుకు సీఎంకు భగవంతుడు ఆయురారోగ్యాలు ,శక్తి ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు . బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని ఎంతో బలోపేతం చేసి అన్ని వర్గాల ప్రజలకు అభ్యున్నతికి పనిచేస్తున్నాడు అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీలో అమలు చేసి ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపించడం జరిగిందని అన్నారు . మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేశారని తెలిపారు. పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర దేవరాజు, రాములు, గోలి వెంకటరమణ, వెంగళ లక్ష్మీ నరసు, శ్రీకాంత్, కిరణ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

*గంభీరావు పేట, ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి జన్మదినం పురస్కరించుకొని టపాసులు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజల ఆదరభిమానాలు పొందిన నేతగా ముఖ్యమంత్రిని అభినందించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, మాజీ ఎంపీటీసీ ఇరిగి పరుశరాములు, ఏఎంసీ డైరెక్టర్లు బాలరెడ్డి, ప్రభాకర్, రాజనర్సు, లింగం, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరపు శంకర్, పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్, వంతం సురేష్, దేశెట్టి రాజశేఖర్, లక్ష్మీ నారాయణ గౌడ్, బాలకృష్ణ, ఒరగంటి నరసింహులు, ఎండి అభిబ్, కాశీ రాములు, టేకుమల్ల ప్రవీణ్ ప్రసాద్ రావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.




## షరతులు లేకుండా పత్తి కొనుగోళ్లు జరపాలి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



ఎలాంటి షరతులు లేకుండా సి సి ఐ పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం చేకూరుస్తున్న కిసాన్ కపాస్ యాప్ ను తొలగించి,పాత పద్ధతిలోనే పత్తి కొనుగోళ్లు చేయాలన్నారు.తేమ శాతాన్ని కూడా కుదింపు చేసి,వర్షానికి పాడియినా పత్తిని కొనుగోలు చేయాలన్నారు. దళారులకు అమ్మి నష్టపోకుండా రైతులు సీసీఐలోనే విక్రయించాలని సూచించారు.సిసిఐ సాకుతో మిల్లర్లు ఇష్టం మచ్చిన రీతిలో రైతులను దగా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా ఎలాంటి షరతులు విధించకుండా పత్తి కొనుగోళ్లు జరపాలని తిరుపతి రెడ్డి కోరారు.

## హమాలి కార్మికులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములో పని చేస్తున్న హమాలీలకు రోజువారి ఖర్చులు చెల్లించాలని ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి కడారి రాములు తెలిపారు.మండలములోని పొత్తూరు గ్రామంలో కార్మికులతో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ హెల్త్ కార్డులను అందజేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రమాద బీమా సౌకర్యం 25 లక్షలు ఇవ్వాలని,క్వింటాల్ కు 60రూపాయలు కార్మికులకు చెల్లించాలని పేర్కొన్నారు.పలు సమస్యలపై గతంలో అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రం అందించిన స్పందన లేదన్నారు.ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలి జిల్లా అధ్యక్షుడు భూంపల్లి భూమిరెడ్డి,ఎల్లయ్య,కొమురయ్య,కదురు మొండయ్య,శ్రీనివాస్, బాలయ్య,రాజేశం పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారములో మండల నాయకులు

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారములో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు శనివారం పాల్గొన్నారు.ఇంటింటా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల అమలు గూర్చి ఓటర్లకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, నాయకులు మాజీ ఎం పి పి లు రమణారెడ్డి, ఐలయ్య,నాయకులు వెంకన్న,పుష్పలత, జ్యోతి, సుజాత,బాల రాజు,వీరేశం,విజయ్ గౌడ్,తిరుపతి, అంజయ్య,నవీన్ రెడ్డి, ఆంజనేయులు, రామస్వామి,రమేష్ పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ సమావేశం

*ఇల్లంతకుంట,*

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో సాయంత్రం స్థానిక ఎస్ ఐ అశోక్ ఆధ్వర్యంలోకమ్యూనిటీ సమావేశం నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించా రు.ఆపద సమయములోడయల్ 100 వినియో గించుకోవాలన్నారు.ద్విచక్ర వాహనాలు విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనం నడపరాదన్నారు.మద్యం సేవించి వాహనదారులు పట్టుబడితే పదివేల వరకు జరిమానా మరియు జైలు శిక్ష తప్పదన్నారు.సోషల్ మీడియా,ఫేస్బుక్ , టెలిగ్రాం,ఇంస్టాగ్రామ్, వాట్సాప్ లలోతెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం మరియు ఫోటోలు పంపవద్దని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ లు రాజయ్య,బాల్ రెడ్డి,కానిస్టేబుల్ రాజేందర్,కొమురయ్య,ప్రజలు పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




క్రీడలు స్నేహభావన్ పెంపొందిస్తాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ గీతా విద్యాలయం మైదానం లో శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళల ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ 202526 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా క్రీడాకారులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువు తో పాటు క్రీడలు ,ఫైన్ ఆర్ట్స్ చాలా ముఖ్యం...క్రీడలు ప్రోత్సహించడం ద్వారానే అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తాం..క్రీడాకారులు ఒలింపిక్స్ లో పథకం సాధించి రాష్ట్రానికి దేశానికి గొప్ప పేరు తెచ్చే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకురావడం విద్య ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పన తో క్రీడలకు ప్రోత్సాహం కలుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో క్రీడా మైదానాలు అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు.ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా క్రీడాకారులకు పండ్లు అందించారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో ఇండియన్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శోభన్ బాబు, జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్ ట్రస్ట్ రవి బాబు రాజ్ కుమార్ పురుషోత్తం అశోక్ రావు , శరత్ రావు, వేణు గోపాల్ మోహన్ వెంకటేష్ యం ఏ ఆరిఫ్ కొలగని సత్యం తిరుమలయ్య దుమాల రాజ్ కుమార్ కోటేశ్వర రావు బిక్షపతి శ్రీనివాస్ క్రాంతి పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు కేక్ కట్ చేసి సీఎంరేవంత్ రెడ్డికిశుభాకాంక్షలుతెలిపారు అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి మరియు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా శ్రమించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండడం హర్షనీయమని ఆయన రాష్ట్ర భవిష్యత్తు ప్రపంచంలోనే గొప్ప స్థాయిలో తీసుకురావడానికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని వాటి వలన ప్రజల్లో అద్భుతమైన మార్పుతో పాటు సంక్షేమం సౌలభ్యం హక్కుల రక్షణ జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంట్ బిల్లు తదితర ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లో అవగాహన ఉండాలని వారు సూచించారుఈ కార్యక్రమంలో కొయ్యాడి మహిపాల్ మాజీ సర్పంచ్ ఎద్దండి భుమారెడ్డి మాజీ ఉప సర్పంచ్ బాపురపు నర్సయ్య,రమేష్ తలారి తలారి రాజేష్ భూమా గౌడ్,దాసరి గంగాధర్, బత్తిని చిన్న భూమయ్య,,కటిపల్లి రాం రెడ్డి, రెడ్డి,అశోక్, బోద్దుల శివకుమార్ కడకుంట్ల నరేష్,జక్కుల సాగర్,గోపి.రవి తదితరులు పాల్గొన్నారు

## బాల పెల్లిలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ బాల పెల్లి గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులఆధ్వర్యంలో నవంబర్ 14 వరకు జరిగే ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున 160 తెల్ల జాతి పశువులకు 136 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ ్రతి సూక్ష్మ ్రజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణ చందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు జ్యోతి విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ అనిత రాజు గంగయ్య రాములు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన దొబ్బల వేణు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త




జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మకిలి ఇజ్రాయిల్ అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందగా ఆ సమయంలో డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త బంగారు దీపక్ ని సంప్రదించగా, ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల అధ్యక్షుడు దొబ్బల వేణు కు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన వేణు బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ ప్రతి 4 5 నెలలకి ఒకసారి రక్తదానం చేస్తూ ఏ సమయంలో అయిన ఎక్కడ అయిన ఫోన్ చేసిన వెంటనే రక్తం, ప్లేట్లెట్స్ దానం చేస్తూ ఉంటానని తెలిపారు అత్యవసర సమయంలో రక్తదానం చేసిన డి.వేణు ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,రక్తదాతల అనుసంధాన కర్త జిల్లా కన్వీనర్ బంగారు దీపక్, యువజన సంఘాల సభ్యులు, బంధువులు పాలేపు రమేష్ ఆనందం స్నేహితులు అభినందించారు.

## జాతీయ స్థాయి శిక్షణలో తెలంగాణా రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా అట్ల శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మైసూరు లో నిర్వహించిన కెరియర్స్ ఇన్ వోకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ఇంటర్ప్రెనర్షిప్ ముగింపు శిక్షణ కార్యక్రమంలో రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మైసూర్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డిజిల్లాకు చెందిన ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ అట్ల శ్రీనివాస్ రెడ్డి ప్రాంతీయ విద్యా సంస్థ మైసూరు లో ఈనెల 6 నుండి 8 వరకు జరిగిన కెరియర్స్ ఇన్ వోకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ఇంటర్ప్రెనర్షిప్ ఫర్ స్కూల్ కౌన్సిలర్స్ అనే జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రద్యుమ్న కుమార్ శెట్టి చేతుల మీదుగా సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో వృత్తి విద్య మరియు వ్యాపారాభివృద్ధి పట్ల మరింత స్పష్టతను మెలకువలను తెలుసు కోవడం జరిగింది. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకత, మరియు ప్రొఫెషనల్ గైడెన్స్ మెరుగుదలకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 లక్ష్యాలను పాఠశాల స్థాయిలో అమలు చేయడానికి ఇలాంటి శిక్షణలు ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తాయి అని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ నుండి ఎస్సీఆర్టీ ఫ్యాకల్టీ సభ్యులు డా. సిహెచ్. భరణి కుమార్, రిసోర్స్ పర్సన్ లు డా. శ్రీధర్, డా. కందాల రామయ్య, చిదురాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డా. దీపక్ ప్రధాన్, ప్రోగ్రామ్ డైరెక్టర్ , జాయింట్ డైరెక్టర్, డా. సంగమేశ్వర, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. పరుల్ సింగ్ సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్సీఈఆర్టీ మరియు డా. ప్రఫోల్ చంద్ర రిజిస్ట్రార్, చాణక్య యూనివర్సిటీ తదితరులు అట్ల శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు.



## అథ్లెటిక్స్ ఉమ్మడి జిల్లా పోటీలకు చెలగల్ విద్యార్థులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్ ఉన్నత పాఠశాలకు చెందిన కౌశిక్ శనివారం రోజున జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభను కనబరచి 100 మీటర్లు, 200 మీటర్లు,400 మీటర్లు పరుగు పందెంలలో ప్రథమ స్థానము సాధించి,హై జంపులో కళ్యాణ్ ద్వితీయ స్థానం సాధించి కరీంనగర్ జిల్లాలో జరుగు ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనారని పిడి వెంకటలక్ష్మి ్ర తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు లతా దేవి ఏపీసీ చైర్మన్ నీరటి సుకన్య ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## జిల్లా స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..



జగిత్యాల పట్టణం లోని ఎస్ కే. ఎన్.ఆర్.డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 14 బాల బాలికల అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించినట్లు జిల్లవిద్యాధికరి . రాము గారు తెలిపారు.ఇందులో జిల్లా లోని 20 మండలాలకు బాల బాలికలు పాల్గొన్నారు . జిల్లా క్రీడల కార్యదర్శి చక్రధర్ రావు మాట్లాడుతూ ఇందులో పాల్గొనే క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడిజిల్ల పోటీలకు ఎంపిక కావాలని కోరారు. ఈ పోటీల నిర్వహణలో పిడి లు విశ్వ ప్రసాద్, క్రిష్ణ ప్రసాద్, అంజయ్య,శ్రీనివాస్,నాయక్, రాజా మల్లయ్యా, కోటేశ్వరరావు, అజయ్,వెంకట్ లక్ష్మీ ్ర,వేణు, భాస్కర్,కిషోర్, గంగ సాగర్,కార్తీక్,గంగాధర్, మధు లిక లు పాల్గొన్నారు.

## హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం.

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య జిల్లాప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఇందిరానగర్ అంబేద్కర్ చౌరస్తాలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షి ంచాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, మనకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి లింగం కుమార్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు ఎలుక రాజు ప్రధాన కార్యదర్శి కర్ర మణికంఠ, గౌరవ అధ్యక్షులు సుంక నరేందర్, బూడిద వినోద్, దొంత కనకయ్య, రోడ్డ మహేష్, సుంక విజేందర్ , సుంకరి కిరణ్, బురుగు అంజయ్య ,కమాద్రి శంకరయ్య, చెమేల కనకయ్య, మశం లక్ష్మయ్యా, ఎలుక సంతు, చందు, ప్రశాంత్, భాస్కర్, ఆక్షేయ్, ఆదర్శ్, నిహన్త్, వెంకటేష్ అమృతరాజు తదితరులు పాల్గొన్నారు



## కరీంనగర్ వార్త

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ రామచంద్రంకు వీడ్కోలు సన్మానం

శంకరపట్నం, ప్రభాతవార్త:

కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలలో భాగంగా గన్నేరువరం బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ రామచంద్రం సేవలు గుర్తు చేసుకుంటు శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజా సంఘం నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా దృక్పథ వ్యక్తి అని ప్రజ సమస్యలను తన సమస్యలుగా భావించి విధి నిర్వహణలో క్రమశిక్షణతో అధికారుల మన్నలను ప్రజల మనసులను గెలుచుకన్నారని అతని సేవలను మరువలేవని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలని అధిరిహించాలని ఆశాభావం వ్యక్త పరిచారు .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ,ప్రముఖ న్యాయవాది హరికృష్ణ గౌడ్,బొంగోని శ్రీనివాస్,బీసీ సంఘం అభిలాష్ గౌడ్ ,ప్రజా వాగేయకారుడు సనత్ జయసూర్య,పర్శరాములు జంగిలి,హరీష్ శ్యామల,ప్రవీణ్,నిజాం తదితరులు ఉన్నారు



## ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆధ్వర్యంలోఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

జూబ్లీహిల్స్ నియోజవర్గం పరిధిలోని షేక్ పేటలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు.అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి డైనమిక్ లీడర్ అని, లక్ష్యాన్ని సాధించే వరకూ ఆయన అవిశ్రాంత పోరు సాగిస్తారన్నారు. రేవంత్ రెడ్డి సాధారణ జడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు ఎదిగిన తీరు అమోఘమని ఆయన కొనియాడారు. రేవంత్ లోని నాయకత్వ లక్షణాలను యువత పుణికి పుచ్చుకోవాల్సి న అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికతో రగిలిన అసంతృప్తిని రేవంతర్ రెడ్డి చల్లార్చడమే కాకుండా పార్టీ నాయకులందరిని ఏకం చేసి ప్రతిపక్షాల చేత ఔరా అనిపించుకున్నారన్నారు. అంతేకాకుండా ఎవరూ ఊహించని విధంగా బీఆర్ఎస్ ను మట్టికరిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి పార్టీ జాతీయ నేతలతోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి కార్యశూరుడే కాకుండా మంచి పాలన దక్షుడని కూడా నిరూపించుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా తన పదవీకాలంలో రేవంత్ రెడ్డి మంచి పాలన అందించాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుడిని కోరుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఉట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఆకుల సత్యం, కాత మల్లేశం, నేరెళ్ల విజయ్ గౌడ్,అంజయ్య, నవీన్ రెడ్డి, వెలిచాల జ్యోతి, తీగల పుష్పలత,తాళ్లపల్లి భాగ్యలక్షి ్మ, రేపాక రమేశ్, కె.తిరుపతి, బి.ఆంజనేయులు, గూడ ఆంజనేయులు, కె.వీరేశం, కె.నర్సింగం తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా యువజనోత్సవాల్లో బాలికల కళాశాల విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియమ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్స వాల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జానపద నృత్యాల్లో రెండవ బహుమతి , ఉపన్యాస పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు, పెయింటింగ్ లో



ప్రథమ, ద్వితీయ బహుమతులు, కథా రచన లో ద్వితీయ స్థానం సాధించారు. విజేతలకు డిఆర్డివో పిడి రఘువరన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో డివైఎస్ వో రవికుమార్, మెప్మా ఈవో శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి కొట్టాల తిరుపతి రెడ్డి, అధ్యాపకులు సాయిశిల్ప, మహిత, రాగలహరి, క్రీడశాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగాఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విస్తృత ప్రచారం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. జూబ్లీ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ లో గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి గెలిపించాలని కోరారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలను, ప్రజా అవసరాలను పట్టించుకోలేదని, ఒంటెద్దు పోకడలతో రాష్ట్ర అభివృద్ధిని నిరక్ష ్యం చేస్తూ కుటుంబ పాలన కొనసాగించారని విమర్శించారు. విద్యావ్యవస్థ, వైద్యం, ఉపాధిని పట్టించుకోకుండా అధికార వ్యామోహంతో నిరంకుశంగా వ్యవహరించారని అన్నారు. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఆయన విమర్శించారు. మరోవైపు బీజేపీమత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా పార్టీ బలపడాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీని నిలుపుకోలేకపోయిందని, పునర్విభజన తర్వాత తెలంగాణకు రావలసిన నిధులను కేటాయింపులో విఫలమైందని ఆయన విమర్శించారు. నియంతృత్వ కుటుంబ పాలనను గద్దె దించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రక్షాళన చేసే దిశగా విద్యా కమిషన్ ఏర్పాటు చేసిందని, రాష్ట్రంలో ఒక నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చేందుకు ఒక కొత్త కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. పేదలకు ఉచిత వైద్యం అందుబాటులో ఉండేందుకు నూతన ప్రదేశంలో ఉస్మానియా ఆసుపత్రి పునర్నిర్మాణానికి ముందడుగు వేసిందని, రాష్ట్రంలో మహిళల ఆర్థిక స్థిరత్వం కోసం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని,నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పేరిట నూతన గృహాలు కట్టించి సమగ్రమైన అభివృద్ధికి పట్టం కడుతోందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ చేసే ప్రచారాలకు మోసపోకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఉట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, ఆకుల సత్యం, కాత మల్లేశం, నేరెళ్ల విజయ్ గౌడ్,అంజయ్య, నవీన్ రెడ్డి, వెలిచాల జ్యోతి, తీగల పుష్పలత,తాళ్లపల్లి భాగ్యలక్షి ్మ, రేపాక రమేశ్, కె.తిరుపతి, బి.ఆంజనేయులు, గూడ ఆంజనేయులు, కె.వీరేశం, కె.నర్సింగం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ఎన్నికల ప్రచారం అనంతరం మహిళలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మద్నిన సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మానకొండూరు మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, తో కలిసి సమీక్ష సమావేశంలో హాజరైన జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్స న్ అడువాల జ్యోతి లక్ష ్మణ్



# హుజురాబాద్ డివిజన్‌లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

## ఆలయాలలో, దర్గాలలో ప్రత్యేక పూజలు.. ప్రార్ధనలు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాలతో పాటు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబరాన్నంటే సంబరాలతో వందల సంఖ్యలో కేకులు కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలో గాంధీచౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, మండల అధ్యక్షులు పర్శరాం రావు, టిపిసిసి నాయకులు సాయిని రవి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుకల ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి సిఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి దారి వెళ్లే ప్రజలకు మిఠాయిలు తినిపించారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. గాంధీచౌక్ వద్ద పండుగ వాతవారణంలో ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నాడని ప్రజాపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో మరింత ఉన్నతమైన స్థానానికి ఎదగాలని వారు ఆశాభావం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు బిజిగిరిషరీఫ్ దర్గాలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యండి సలీంపాషా, పర్లపల్లి నాగరాజు, తౌఫిక్, పూదరి శివకుమార్, సలీం, మాజీ సర్పంచ్ రాచపల్లి సదయ్యలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**హుజురాబాద్‌లో..**

శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల పుష్పలత, మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, లంకదాసరి లావణ్య, సొల్లుబాబు, సందమల్ల బాబు, పంజాల రాంచందర్‌గౌడ్, కిషన్‌రెడ్డి, కిరణ్ రెడ్డి, నరేష్‌ల ఆధ్వర్యంలో ఆశేశంగా తరలివచ్చిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలు కలలు కన్న సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ప్రజాపాలన అందిస్తున్న పాలకుడిగా, సేవకుడిగా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిండ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జమదగ్నితో పాటు అనేక మంది పాల్గొన్నారు.

**ఇల్లందకుంటలో..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా అపర అయోధ్యగా పిలవబడుతున్న ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి దేవస్థానం ప్రాంగణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణిల ఆధ్వర్యంలో అశేశంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలోఓ బారీ కేకు కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసారు. అనంతరం ఆలయంలోని ప్రదాన గర్భగుడిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన, ఇవ్వని అన్ని హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థి దశ నుండి రాజకీయాలలో అంచలంచెలుగా ఎదుగుతూ, జెడ్పిటిసిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపిగా, ముఖ్యమంత్రిగా దేశంలోనే అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నతమైన పదువులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్, ఎక్కటి సంజీవరెడ్డి శివకుమార్, పరమేశ్వర్, కిరణ్, రాజేందర్, చిరంజీవి, మల్లేషం, తిరుపతిరెడ్డి, వీరారెడ్డి, కొండాల్‌రెడ్డిలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## విద్యా వ్యవస్థ పటిష్టతకు చర్యలు శూన్యం

### -- కొత్త విధానంతో మరింత నష్టం

### -- డిటిఎఫ్ నేత యం. రఘు శంకర్ రెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం, పటిష్టత కోసం చర్యలు తీసుకోవాలని, కొత్త కొత్త విధానంతో మరింత నష్టమని డిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటి రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి యు. రఘు శంకర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో డిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ కొరకు టీచర్లతో కూడిన పర్యవేక్షక కమిటీలు వేయడం సమంజసం కాదని, రెగ్యులర్ మండల విద్యాధికారులను, ఉప విద్యాధికారులను నియమించి వారి ద్వారానే పాఠశాలల్లో బోధనాభ్యసన కార్యక్రమాలు పర్యవేక్షించబడాలని అన్నారు. సర్వీస్ రూల్స్ ప్రతిష్టంభన తొలగించి రెగ్యులర్ పర్యవేక్షణ అధికారులను నియమించి పాఠశాలలు పర్యవేక్షణ చేయాలని, అంతేగాని టీచర్లతో కూడిన కమిటీలు వేసి వారు పని చేస్తున్న పాఠశాలల్లో బోధనాభ్యసన కార్యక్రమాలకు ఆటంకం కల్గించవద్దని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లుగా ప్రభుత్వం చెబుతున్నా వాస్తవంగా నిధుల కేటాయింపు తక్కువగా ఉందని, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తుందని అన్నారు. కార్పోరేట్ విద్యారంగం పై ప్రభుత్వ నియంత్రణ ఏ మాత్రం లేకుండా పోయిందని, ప్రభుత్వ, ప్రైవేటు విద్యారంగ తారతమ్యాలు సమాజ అసమానతలు పెంచడానికి దోహదం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి కార్పొరేట్ విద్యారంగాన్ని నియంత్రణ చేసి సమాజంలో అసమానతలు పెరుగకుండా చూడాలని కోరారు. డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలు ఎస్.సి.ఈ.ఆర్.టి, పాఠశాల విద్యా సంచాలకులు, ఎస్ఎస్ఏ అధికారుల సమన్వయంతో ఇవ్వడం లేదని, రకరకాల బోధనేతర కార్యక్రమాలు నిర్వహించడం వలన రెగ్యులర్ బోధనకు ఆటంకం కలుగుతున్నదని, అలా కాకుండా అన్ని స్థాయిల్లో అధికారుల సమన్వయంతో అమలు చేయడానికి వీలుగా ఉండే కార్యక్రమాలు మాత్రమే ఇవ్వాలని కోరారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిఏలు విడుదల చేసి పిఆర్సీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖలో వివిధ యాప్ లు, ఆన్ లైన్ డాటా నమోదుతో విద్యాబోధనకు ఆటంకం కలుగుతున్నదని, వీటిని తగ్గించి బోధనకు అవకాశం ఎక్కువ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రాంమోహన్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె. నారాయణ రెడ్డి, చకినాల రాం మోహన్, ఏ. దామోదర్, తాళ్ళపల్లి తిరుపతి, బి. రమేష్, శ్రీరాం చక్రధర్, తూముల తిరుపతి, వేల్పుల రత్నం, యు. శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



## ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి, ఎస్‌సి, ఎస్‌టి, జేఏసి బలోపేతం

### -- హుజురాబాద్ ఇంచార్జిగా వేల్పుల చందు యాదవ్ నియామకం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, జేఏసి (జాయింట్ యాక్షన్ కమిటీ) బలోపేతం దిశగా శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో ఒక





ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిసి, ఎస్‌సి, ఎస్‌టి, జేఏసి రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జేఏసి ను మరింత బలోపేతం చేయాలని, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, జేఏసి ప్రజల సకల సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే అని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం బిసి, ఎస్‌సి, ఎస్‌టి, జేఏసి ఇంచార్జిగా వేల్పుల చందు యాదవ్ గారిని నియమించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బాధ్యులు తాళ్ల నరేష్, శ్రీకాంత్, జమ్మికుంట మండల కమిటీ సభ్యులు మడుగుల సందీప్, దొడ్డె సురేష్, సాగర్, మచ్చ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి తో పాటు నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జెడ్పీటీసీ స్థాయి నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే గా, ఎంపిగా గెలిచి జాతీయ కాంగ్రెస్ అధిష్టానంలో చెరగని ముద్రవేసుకొన్న రేవంత్ రెడ్డి శాసన సభ ఎన్నికలలో తన సారథ్యంలో నడిపించి అత్యధిక స్థానాలు సాధించి అధికారంతో గద్దెనెక్కిన ఘనత రేవంత్ రెడ్డి దేనని కొనియాడారు. రాబోయే కాలానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు కర్ర భగవాన్ రెడ్డి, రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్య, కొండల్ రెడ్డి, తిరుపతి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, వీరయ్య, మధుకర్, మార్కెట్ డైరెక్టర్ రషీద్, ధర్మకర్త మధుకర్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు రామకృష్ణ, నేతలు కొమురయ్య, మోటం శ్రీనివాస్, గట్టయ్య, గెల్లు కొమురయ్య, గాజుల శ్రీనివాస్, అజాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల కూల్చివేతపై కలకలం

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం '48 గంటల్లో పునర్నిర్మాణం చేయండి..లేకపోతే తీవ్రమైన చర్యలు తప్పవు'.**

గోదావరి ఖని, ప్రభాత వార్త:....

.గోదావరిఖని ప్రాంతంలో అధికారులు రోడ్డువిస్తరణ పేరుతో 46 దారి మైసమ్మ ఆలయాలను కూల్చివేయడం చుట్టూ రాజకీయ రగడ చెలరేగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ ఆలయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్న అధికారుల వైఖరిని ఆయన ప్రశ్నించారు. తాజాగా హైదరాబాద్‌లో ఉన్న బండి సంజయ్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీలకు ఫోన్ చేసి తీవ్రంగా మందలించినట్లు తెలిసింది. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే కారణంతో దేవాలయాలను కూల్చిన అధికారులను ఆయన ప్రశ్నిస్తూ –"అదే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులు ఎందుకు వదిలేశారు? హిందువుల భక్తి, మనోభావాలు మీకు పట్టవా?" అని మండిపడ్డారు."48 గంటల్లో ఆలయాలను తిరిగి కట్టించండి"బండి సంజయ్ అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. "మీకు 48 గంటల సమయం ఇస్తున్నాను. కూల్చివేసిన దారి మైసమ్మ ఆలయాలను ఆలోపు పునరుద్ధరించండి. లేదంటే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను కూడా కూల్చివేయాల్సిందే. నేను స్వయంగా గోదావరిఖని వస్తాను," అంటూ ఆయన హెచ్చరించారు. ఆలయాల కూల్చివేతకు కారణంగా అధికారులు "రోడ్డువిస్తరణలో భాగం" అని చెప్పడంతో మంత్రి తీవ్రస్థాయిలో ప్రతిస్పందించారు. "భక్తుల విశ్వాస కేంద్రాలైన ఆలయాలపై ఇలాంటి చర్యలు ఎందుకు? ప్రతిరోజు ఆ మైసమ్మ ఆలయాల వద్ద ఆటోడ్రైవర్లు, భక్తులు ప్రార్థనలు చేస్తారు. వారి భావాలను ఎందుకు విస్మరించారు?" అని ప్రశ్నించారు. అధికారుల తీరుపై మండిపాటుఎవరి మెప్పు కోసం ఈ చర్యలు తీసుకున్నారు? ఏం తమాషా చేస్తున్నారా?" అంటూ ఆయన



వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా సంబంధిత అధికారులందరినీ ప్రజల ముందు జవాబు ఇవ్వాల్సిందిగా బండి సంజయ్ హెచ్చరించారు. ఈ అంశంపై పార్టీ రాష్ట్ర నాయకులతో, పెద్దపల్లి జిల్లా నేతలతో ఆయన అత్యవసర చర్చలు నిర్వహిస్తున్నారు. తదుపరి చర్యలపై చర్చలు కొనసాగుతున్నాయిజూబ్లీహిల్స్ ఉపఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే గోదావరిఖని వెళ్లాలనే నిర్ణయాన్ని ఆయన ప్రకటించారు. 46 మైసమ్మ ఆలయాల కూల్చివేతపై హిందూ మతసంస్థలు, భక్తులు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పరిధిలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అధికారుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, పరిస్థితి ఎలా మలుపు తిరుగుతుందో వేచిచూడాల్సి ఉంది...

# రైల్వే ఓవర్ బ్రిడ్జీని వెంటనే పూర్తి చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రైల్వే ఓవర్ బ్రిడ్జీని వెంటనే పూర్తి చేయాలని బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని కూనారం రోడ్డులో పెద్దపల్లి నుంచి కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే గేట్‌పై నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జీ పనులు, సర్వీస్ రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూనారం రోడ్డు నుంచి కాల్వ శ్రీరాంపూర్, వరంగల్ వెళ్లే దారి మార్గంలో రైల్వే గైట్ల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు ఏర్పడుతున్నాయని, తొమ్మిది సంవత్సరాల క్రితం కేంద్ర బిజెపి ప్రభుత్వం మొదలు 70 కోట్లు, తర్వాత 90 కోట్లు మంజూరు చేయడమైందని, తర్వాత పనులు చేపట్టే కాలానికి 130 కోట్లు బడ్జెట్‌ను ప్రకటించడం జరిగిందని, అప్పుడు రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం, అప్పటి ఎమ్మెల్యే నిరక్ష్యం కారణంగా పనులు వేగవంతం కాలేదన్నారు. ఎమ్మెల్యే నిరక్ష్యం కారణంగా రైల్వే గేట్లు పడడం ద్వారా ఎమర్జెన్సీ కేసుల విషయంలో అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొవడం జరిగిందని, అలాగే ప్రజలు కూడా అనేక ఇబ్బందులకు లోను కావడం జరిగిందన్నారు. ఇప్పుడు పనులు మొదలైన తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మెల్యే కూడా పనుల విషయంలో పట్టించుకోక పోవడం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ సర్వీస్ రోడ్ల విషయంలో పట్టించుకోని కారణంగా రోడ్లపై గుంతలు, దుమ్ము ధూళితో ప్రజలు అనేక బాధలకు లోనవుతున్నారని వెంటనే ఓవర్ బ్రిడ్జీ పనులను వేగవంతం చేయించాలని,



అలాగే సర్వీస్ రోడ్ల మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిలారపు పర్వతాలు, తంగేడా రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, చిలివేరి సంపత్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, వొళ్లే తిరుపతి, రాజాం మహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఆడెపు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, గుడ్ల సతీష్, బోలవేన సురేందర్, దాసరి కృష్ణ, శివయ్య గౌడ్, సబ్బు మల్లయ్య, పోగుల రాజు, మహేష్, గాదాసి సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, కందుల సదయ్య, వీరేష్ గౌడ్, శ్రీనివాస్, పడాల శ్రీను, బర్రె సదానందం, సదయ్య, బండ శ్రీనివాస్, మధుకరణ్, అంజి, మహేష్, వెంకటేష్, హరీష్ రవి, ఉదయ్, చంటి మహేష్, రాజేందర్, సురేష్, సంతోష్ తదితరులున్నారు.

# మోసపోయిన బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే ఆశ్రయించాలి

**జీరో చిట్టీలు నిర్వహిస్తే నిర్వహకులపై చర్యలు తప్పవు**

**పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అమాయకులను మాయ మాటలతో మోసం చేసి కోట్లు కొల్లగొట్టిన పెద్దపల్లి భరత్‌నగర్‌కు చెందిన చిట్టీ వ్యాపారి హనుమాన్ ప్రసాద్ వల్ల ఇంకా ఎవరైనా మోసపోయిన బాధితులుంటే తమను ఆశ్రయించాలని పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు తెలిపారు. చిట్టీ వ్యాపారి హనుమాన్ ప్రసాద్ చిట్టీల పేరుతో కోట్లు కొల్లగొట్టి గత సంవత్సరం పెద్దపల్లిని వదిలి హైదరాబాద్‌కు మకాం మార్చాడని తెలిపారు. సుమారు 100 మందికి పైగా హనుమాన్ ప్రసాద్ వల్ల మోసపోయిన బాధితులున్నారని తెలిపారు. చిట్టీల పేరుతో హనుమాన్ ప్రసాద్ తమను మోసం చేశాడని గ్రహించిన బాధితులు గ్రహించి ఫిర్యాదు చేశారని చెప్పారు. దీంతో సాంకేతిక పరిజ్ఞానంతో ట్రేస్ అవుట్ చేసి హైదరాబాద్‌లో హనుమాన్ ప్రసాద్‌ను వల పన్ని పట్టుకొని ఈ నెల 7న కస్టడీకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచామని తెలిపారు. చిట్టీ వ్యాపారి హనుమాన్ ప్రసాద్ వల్ల ఇంకా ఎవరైనా మోసపోయిన బాధితులు ఉన్న తమను ఆశ్రయించాలని సూచించారు.



పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అనార్తరైజ్డ్ చిట్టీలు నిర్వహిస్తే నిర్వహకులపై చర్యలు తప్పవని, ఎవరూ కూడా అనార్తరైజ్డ్ చిట్టీలు నిర్వహించే వారి వద్ద చిట్టీలు వేసి మోసపోవద్దని సూచించారు.

## భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా మైసమ్మ ఆలయాలపై విధ్వంసం

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరిఖని పట్టణంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మైసమ్మ ఆలయాలపై విధ్వంసం జరిగిందని పెదపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో సుమారు 48 మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేవారు. ఇది భక్తుల విశ్వాసాన్ని అవమానపరచే చర్యగా మాత్రమే కాకుండా, స్థానిక ప్రజల సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను తాకే దురదృష్టకర సంఘటనగా పరిగణించాలన్నారు. ప్రజల భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోకుండా, సాంప్రదాయంగా పూజించబడుతున్న దేవాలయాలను ధ్వంసం చేయడం పూర్తిగా అన్యాయమన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబును కోరారు. భక్తుల మనోభావాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యతని, ఈ



ఘటన పట్ల నిరక్ష్యం చూపిస్తే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉండవని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తానని అన్నారు. గోదావరిఖని ప్రజలు చూపుతున్న ఆవేదనను అర్థం చేసుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పెద్దపల్లి వార్త



## పెద్దపల్లి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును విజ్జన్న యువసేన అధ్యక్షులు అల్లం వినోద్ శనివారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి, స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదువులకు చేరుకోవాలని వేడుకున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు అప్పన్నపేట విద్యార్థులు ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు అలీషా, అర్చన, 8వ తరగతి విద్యార్థి సృజన్ అండర్ 17 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 7 నుంచి 9 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పుల సురేందర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెడ్‌మాస్టర్ పురుషోత్తం, ఉపాధ్యాయులు శ్రీదేవి కనకయ్య, ఎల్.శ్రీనివాస్ రాజేశ్వరరావు, మంజుల జ్యోతి, శ్రీనివాస్, భాస్కర్ వాసంతి, సోనీ అభినందించారు.

## ఘనంగా లక్ష్మి, గణపతి హోమం



గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలో దారి మైసమ్మ గుడులను అధికారులు కూల్చిన ఘటనపై, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, అధికారులపై చర్యలకు ఆదేశిస్తూ, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచనలతో శ్రీ కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్ నేతృత్వంలో ప్రధాన చౌరస్తా సమీపంలోని ఆటో యూనియన్ అడ్డ వద్ద దారి మైసమ్మ గుడి ఆవరణలో వేదపండితులచే లక్ష్మీ, గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ యజ్ఞం ద్వారా ప్రజల సంక్షేమం, శాంతి, ఐక్యత స్థిరపడాలని దేవతలను ప్రార్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, శ్రీ కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్ మాట్లాడుతూ దేవాలయాల కూల్చివేత ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని, కానీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించినట్లుగా శాంతి, సమన్వయంతో భక్తి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో సత్సంకల్పం నిలుస్తుందని, ఇలాంటి ఘటనలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలెక్టర్‌ని కోరారని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరుగకుండా అధికారులను ఆదేశించారని తెలిపారు. ప్రతిపక్షాలు అనవసరమైన ఆరోపణలు చేసి రాజకీయ లాభం పొందాలని ప్రయత్నిస్తున్నప్పటికీ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లక్ష్యం ప్రజల మేలు, మత ఐక్యత, సమాజ శాంతి మాత్రమేనని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టంగా చూపించిందన్నారు. ఈ హోమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.

# సోనియమ్మ గుడి వద్ద రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మల్యాల,,ప్రభాత వార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మల్యాల మండల కేంద్రంలోని సోనియమ్మ గుడి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగాయి, ఈ సందర్భంగా కేకు కత్తిరించి ఘనంగా స్వసబ రాలు నిర్వహించారు,ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, వెలమ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరాపు తిరుపతి, మ్యక లక్ష్మణ్, తోట్ల చంద్రశేఖర్, నాగులపేట సంజీవ్, వీరభతిని ప్రసాద్, తాళ్ల హరినాథ్, నులుగొండ సురేష్, అల్యారి రాజిరెడ్డి, మంద తిరుపతి ,సుల్తాన్ సుదర్శన్, సల్మాన్, స్వతత ప్రకాష్ రెడ్డి, స్వామి రెడ్డి, ఎండి



ఇమామ్, అంజిరెడ్డి, గడి అనిల్, నల్లపు మల్లేశం, మనోజ్ క్రాంతి, కోరే రెడ్డి ,జంగిలి హనుమంతు, మల్లయ్య, భోగరాజు, శంషుద్దీన్, మురళి, సాయి, రాజేశం, బాలె హను మాండ్లు, ,పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు ఆధ్వర్యం లో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్,మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,నాయకులు వొళ్లల కృష్ణాహరి,మునిగాల చందు,గుర్రం రమేష్ గౌడ్,ముద్దం తిరుపతి గౌడ్, ముద్దసని రంగన్న, మవూరపు రాములు,నెరుమాట్ల మల్లేశం,కళ్లెం రవీందర్, బీర్ల ఐలయ్య,చిల్ల ఐలయ్య,మారు తిరుపతి రెడ్డి, దూస కైలాషపతి,నూనె చందు,యువజన కాంగ్రెస్ నల్లాల అఖిల్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఇర్ల స్వామి,పెరుమండ్ల రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్,గడమల్ల గంగారం, జడి రాజు,మారం శ్రీనివాస్, ఒరుగుల శేఖర్, కనుమల్ల రాజశేఖర్, ఆకుల సురేష్,కొట్టె చంద్రయ్య,బొడిగే తిరుపతి,పాలూరి ప్రసాద్, పల్లపు కుమార్,శేఖర్, నెల్లి సంతోష్,సంబోజీ సునీల్, చంద్ పాషా,పెద్ది శ్రీనివాస్మహమ్మద్ రజాక్,జహంగీర్,ఎలుగు రాజేందర్,విద్యాసాగర్,సోమిడి శ్రీనివాస్, బండారి రాజేష్,గుర్రం రాజేందర్,బండారి అఖిల్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాలతో శనివారం పట్టణ అధ్యక్షుడు జెట్టిలింగం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు ఘనంగా జరుపుకోగా..ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. పేదలకు ఇల్లు నిర్మాణం కోసం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంట్ బిల్లు ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,డాక్టర్ బిజ్జారపు శ్రీనివాస్,ఎర్రోళ్ల హనుమాండ్లు,హఫీజ్,రాజారెడ్డి,డాక్టర్ ఉప్పుల నాగభూషణం,పిప్పర రాజేష్,తుమ్మనపల్లి రాంప్రసాద్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్,పూదరి నర్సా గౌడ్,కొమ్ముల సంతోష్ రెడ్డి,గూడూరి తిరుపతి,సుంకేట ఆనంద్,ము ఖీమ్,షకీల్,శంకర్,ఆడెపు రమణ,సత్యనారాయణ, మాధవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముందుకే వైద్య పరీక్షలు

లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పలు ఉచిత వైద్య పరీక్షలు ప్రజల ముందుకు తీసుకెళుతున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంపు నిర్వహించారు.కాగా అన్నమయ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్ వెంకట్ రెడ్డి,డాక్టర్ సాయికిరణ్ లు సుమారు 100 మందికి పరీక్షలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ జైపాల్ రెడ్డి,క్యాషియర్ చంద్రశేఖర్,ఆల్టోండర్ గంగాధర్,కొలు రాజగౌడ్, కొప్పుల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలు పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో పలువురిని శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారుజగిత్యాల ఏసి ఎన్ చానల్ అధినేత అన్వర్ భాయ్ తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ ఖాజిం అలీ ఫిరోజ్ సర్వర్ మున్నా భాయ్ కుతుబ్ తదితరులు ఉన్నారు.ప్రముఖ న్యాయవాది మాకునూరి హనుమంత రావు డ్రైవర్ జగిత్యాల పట్టణ 34వ వార్డు కి చెందిన పిట్ట గంగాధర్ గారి తల్లి పిట్ట గంగరాజు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.వెంట మాజీ కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు తదితరులు ఉన్నారు.



చొప్పదండి వార్త

# కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల సందడి

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది, రెండవ శనివారం ఉద్యోగులకు విద్యార్థులకు సెలవు ఉండడంతో శ్రీ స్వామివారికి శ్రేష్ఠమైన శనివారం కలిసి రావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు కొండగట్టుకు తరలివచ్చారు, కొండపైన వై, జంక్షన్ ప్రాంతంలో వాహనాల రద్దీతో పాటుగా ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి, కాగా ఉదయాన్నే వచ్చిన భక్తులు పుష్కరినిలో స్నానం ఆచరించి శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు, వివిధ ప్రాంతాల నుండి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన భక్తులు కూడా శ్రీ స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు, పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో శ్రీ స్వామివారి దర్శనానికి ఆలయ క్యూ లైన్లు రద్దీగా మారాయి,

# నవోదయ విద్యాలయాలలో విలువలతో కూడిన విద్య

ఇన్చార్జి ప్రిన్సిపల్ కే బ్రహ్మానందరెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** జవహర్ నవోదయ విద్యాలయాలలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని నవోదయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే బ్రహ్మానందరెడ్డి అన్నారు ఈ మేరకు శనివారం పిటిసి సమావేశంలో వారు మాట్లాడారు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమన్వయంతో ఉంటే విద్యార్థు లకు భావితరాలకు బాటలు వేయవచ్చని సూచించారు ఈ సందర్భంగా పిటిసి సభ్యులు పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ నవోదయలో అందిస్తున్న విద్యాసేవలను కొనియాడారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పి టి సి సభ్యులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ప్రభాత వార్త వాజేడు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను పేరూరులో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగాసి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతూ అహర్నిశలు ప్రజల కోసం పాటుపడే రేవంత్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణమూర్తి, నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గొద్దె సాయిబాబు, ఆత్మకూరు ప్రవీణ్, అరికెళ్ల వేణుబాబు పాల్గొన్నారు.

## బండపల్లి లో సీఎం రేవంత్రెడ్డి జన్మదిన వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు, శ్రీ లక్ష్మీ ్మ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు కేకు కోసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటకం మల్లేశం,ముస్కు మల్లారెడ్డి, ఏనుగుల లచ్చిరెడ్డి, డాక్టర్ అజీమ్, లింగంపల్లి బాబు, అన్వర్, పల్లపు ఇసాక్, అంబాల దాసు, కుమ్మరి ఆశయ్య పాల్గొన్నారు.

## నిషేధిత గుడుంబా పట్టివేత

వేములవాడ రూరల్ ఎస్ఐ



వేములవాడ రూరల్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్ మండలంలో పోలీసుల తనిఖీలు క్రియ ాశీలకంగా కొన ాసాగుతున్నాయి. వట్టెంల వద్ద వాహన తనిఖీల సమయంలో నిషేధిత గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన పల్లెపు మల్లేశం వద్ద నుంచి పోలీసులు 3 లీటర్ల నిషేధిత గుడుంబాతో పాటు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను రూరల్ ఎస్ఐ వెంకట్రాజం పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిషేధిత మద్యం రవాణాపై ఎవరినీ వదిలేది లేదని కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్రాజం హెచ్చరించారు.

## ఆర్య క్షత్రియ గ్రామ కమిటీ ఎన్నిక



చందుర్తి నవంబర్ 8: ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఆరె క్షత్రియ గ్రామ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మొకిడే సత్తయ్య, ఉపాధ్యక్షులుగా మొకిలే సత్తయ్య, క్యాషీయర్ బొరుగయ రాజు,సలహాదారుని గా లాండే లింగన్న, ప్రధాన కార్యదర్శిగా కుసుంబ రామర్నత్న, కార్యదర్శిగా శేఖర్ లను ఎన్నుకున్నట్లు ఆర్య క్షత్రియ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ కుసుంబ జనార్ధన్, లాండే సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లెమడుగు విద్యార్థి జాని కి కాంస్య పథకం

ఖమ్మం అర్బన్, నవంబర్8(ప్రభాత వార్త)

రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ లో మల్లెమడుగు విద్యార్థి జాని కి కాంస్య పథకం లభించింది.గత మూడు రోజులుగా వికారాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 బాలుర ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ లో మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మామిడాల జానీ కాంస్య పథకం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి పి.డి బియ్యని కృష్ణయ్య తెలియజేశారు. గత సంవత్సరం అండర్ 14 ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ ఎంపికై వనపర్తి లో ఆడడం జరిగిందని వారు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిడి కృష్ణయ్య కు హార్ట్ సర్జరీ జరిగి రెండు స్టాంట్లు పడినప్పటికీ విద్యార్థులకు మెరుగైన శిక్షణను అందించడం ద్వారానె రాష్ట్రస్థాయిలో ఇప్పటికే ఒక బంగారు పతకం, రెండు రజిత పథకాలు,నాలుగుకాంస్యపథకలు సాధించగలిగారనివారుకొనియాడారు. రాష్ట్రస్థాయిలో కాంస్య పథకం సా ధి ం చి న జా ని వ ం డ ల వి ద్యా శా ఖా ధి కా రి శై ల జ ,పాఠశాలప్రధానోపాధ్యాయులుసాంబమూర్తిఉపాధ్యాయులు,అమ్మఆదర్శపా ఠశాలఅధ్యక్షులు అలివేణి,60,59డివిన్ల కార్పొరేటర్స్ నిరంజన్,లలితరాణి,గ్రామపెద్దలుకృష్ణ,బోజర్లసూర్యం,కృష్ణమూర్తి,జానీమియా,సైదులు,బట్టపోతులసతీష్,వైకుంఠచారి,శ్రీనివాస్,తిరుపతిరావు,ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ప్రథమ చికిత్స వైద్యుల సేవా సంఘం పేరుతో చందాలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రథమ చికిత్స వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిమల్లె మల్లేశం

పెగడపల్లి, ప్రభాతవార్త:

ప్రథమ చికిత్స వైద్యుల స్వచ్ఛంద సేవా సంఘం పేరుతో కొంతమంది ఆర్.ఎం.పి పిఎంపీలు చందాలు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చినట్లు ప్రథమ చికిత్స వైద్యుల స్వచ్ఛంద సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిమల్లె మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స వైద్యుల సేవా సంఘం పేరుతో ఎవరైనా చందాలు వసూలు చేస్తే మా దృష్టికి తీసుకురావాలని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారిని నమ్మి అమాయక ప్రజలు మోసపోవద్దని పేర్కొన్నారు.

## చెన్నకేశవస్వామి ఆలయంలో హుండీని పగలగొట్టిన దొంగలు,

వెల్గటూర్ ,ఎండపల్లి, ప్రభాతవార్త 8,

ఎండపల్లి మండలంలోని గోడిశెల పాట గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవాలయంలో శుక్రవారం దొంగలు హుండీని పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లారు, దేవాలయంలో ఉన్న సీసీ కెమెరాలు ఎత్తుకెళ్లారు, పోలీసులకు ఆలయ అధికారులు సమాచారం అందించారు ,రాజారాం పల్లి ఎల్లమ్మ ఆలయంలో ఉన్న హుండీని ఎత్తుకెళ్లినట్లు సమాచారం పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది ,

## గణపతి ఆలయంలో అభిషేకం.

ధర్మపురి ,ప్రభాతవార్త.



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో గల శ్రీ గణపతి ఆలయంలో శనివారం అర్చకులు అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో స్వామివారికి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించిన అనంతరం హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆలయంతో పాటు శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తల మండల సభ్యులు, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్లు సద్వినియోగం చేసుకోవాలి

.బుగ్గారం ప్రభాత వార్త 7

పాఠశాలలో చదువుతున్న ్ఞ విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 5 నుండి 8 వ తరగతి వరకు బాలికలకు నెలకు 150 చెప్పిన 10 నెలలకు 1500 రూపాయలు మరియు బాలురకు నెల కి 100 రూపాయల చొప్పున 10 నెలలకు 1000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది.ఇది ప్రైవేటు పాఠశాలలకు వర్తించదు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువ ుతున్న 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు బాల బాలికలకు నెలకు 300 రూపాయలు చొప్పున 10 నెలలకు 3000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది.విద్యార్థులకు వారి స్వంత బ్యాంకు ఖాతా ఉండాలి

# ధర్మపురి వార్త

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

వెల్గటూర్ ప్రభాత వార్త,



8 మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు, అనంతరం మండల నాయకుల కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,,కోటిలింగాల ఆలయ కమిటీ అధ్యక్షులు పూదరి రమేష్ ,మండల కాంగ్రెస్ నాయకులు బండెల ఉదయ్ కుమార్ ఎనగందుల సంతోష్ ,మెరుగు మురళి గుండాటి సందీప్ రెడ్డి ,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంధ్ర శ్రీకాంత్ రావు, కమిటీ చైర్మన్ మెరుగు నరేష్, గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోలోజు శ్రీనివాస్ జూపాక ప్రవీణ్ గుమ్ముల వెంకటేష్ లకుమల్ల దేవయ్య జితేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మద్నిన సందర్భంగా జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ధ్యేయంగా నిరంతం ప్రజలకోసం పరి తపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందంగా ఆరోగ్యంగా ఉండి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలనీ ఆకాంక్షి ంచారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురంశెట్టి గౌతం,మార్కెట్ డైరెక్టర్లు కట్ట లక్ష ్మణ్ రావు, అత్తెన శివయ్య, కొక్కుల జలందర్,మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ కస్తూరి హరి కిరణ్, అవునురి శ్రీధర్,నాయకులు రాపల్లి గంగన్న,కొంద్ర గంగరెడ్డి,తడగొండ విజయ్,కాసారపు ప్రవీణ్ గౌడ్,చిర్ర దిలీప్,తాడూరి సత్యనారాయణ,నేరెళ్ల మహేష్, విజయ్, శ్యామ్,లింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త: మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురక్కంటి సత్తిరెడ్డి, డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, లింగంపల్లి మహేష్ ,తౌటు గంగాధర్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఒరగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి ,అమీరిశెట్టి మల్లారెడ్డి, ముదుగంటి పవన్ రెడ్డి, నీరటి రాజ్ కుమార్, ముంజ మహిపాల్ గౌడ్ ,ఐలేని వంశీధర్ రావు, దీకొండ మహేందర్, కట్ల శ్రీనివాస్, పన్నాటి నవీన్ కుమార్, శ్రీనివాస్, సుంకే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ వివరాల సమర్పణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



అక్టోబర్ 30న సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ 12వ మహాసభలు ఎన్టీపీసీలోని సిఐటియు కార్యాలయంలో జరిగాయి. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా యూనియన్ చేసిన కార్యక్రమాలు పోరాటాలను సమీక్షి ంచుకోవడం జరిగింది. భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకున్నారు. అలాగే నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు శనివారం ఎజిఎం హెచ్ఆర్ బిజయ్ కుమార్‌కు నూతన కమిటీ తరఫున అధ్యక్షులు ఎండి.యాకూబ్, ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాంసాని శంకర్, కోశాధికారి ఆడెపు రమేష్ వివరాలు సమర్పించారు. ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారంలో నూతన కమిటీకి సహకారం అందించాలని కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే విజ్జన్న జన్మదిన వేడుకలు.



ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా గోపరపల్లి గ్రామంలో మాజీ సింగల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచినారు,పిట్టల ఎల్లయ్య పల్లి లో మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచినారు పోత్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సిరిసేట్టి రాహుల్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి ముద్దుబిడ్డ ప్రజల ఆపద్బాంధవుడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని అదేవిధంగా వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే విజయరమణా రావు జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం జూలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, జూలపల్లి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన హృదయ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,పెద్దపల్లి శాసన సభ్యులు విజయరమణా రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు పాల్గొని, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన నాయకుడు మన ప్రియతమ నాయకులు పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు మన జూలపల్లి మండలానికి గ్రామ గ్రామాన సిసి రోడ్ నిర్మిస్తూ పెద్దపల్లి నుండి జూలపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం రైతు సంక్షేమం కోసం నిరంతరం కష్టపడే నాయకుడు మన విజ్జన్న అని కొనియాడారు.రైతులకు వడ్ల విషయంలో ఒక గింజ కూడా కటింగ్ లేకుండా రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఏకైక నాయకుడు మన విజ్జన్న అని తెలిపారు.అలాగే ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని,ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని,ప్రజలకు ఇంకా మరిన్ని సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు,లోక జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త రవీందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కందుకూరి అంజయ్య,మల్లారపు సంతోష్ కుమార్,గంగిపల్లి చుక్కయ్య,కోరికంటి మల్లయ్య,యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు గాగిరెడ్డి దేవందర్ రెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి,సిరికొండ కొమురయ్య,పొట్యాల శంకరయ్య,అమరగాని లింగయ్య గౌడ్,కోరేపు సంపత్,చిదురు శ్రీనివాస్,పెసర స్వామి,వేల్పుల లింగయ్య,కొట్టె సంజీవ్,చెరుకు కనుకయ్య,ఎండీ గౌస్ పాషా,తొంటి మధుకర్,బోట్ల వెంకటేష్,దాడి కుమార్,అమరగని సాయి గౌడ్ తదితరులు పాలుగోన్నారు.

## పాత నేరస్తులు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి



ముత్తారం, ప్రభాతవార్త:

వివిధ కేసుల్లో ఉన్న పాత నేరస్తులు మళ్లీ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని మంథని సిఐ బి.రాజు సూచించారు. ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులకు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కుటుంబ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

## సమస్యలు పరిష్కారం కాకుంటే సమ్మెకు




గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో కార్మికుల పెండిరగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్జీ 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌కు 10 డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు మాట్లాడుతూ సింగరేణిలో పెండిరగ్ లో ఉన్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కమిటీల పేరు మీద కాలయాపన చేయవద్దని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం కృషి చేస్తున్నప్పటికీని కొన్ని కార్మిక సంఘాలు గనులపై ఎఐటియుసిపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని వారు తిప్పికొట్టారు. మార్చి నెలలో నిర్వహించిన స్ట్రక్చరల్ మీటింగ్ లో సంవత్సరంలో 150 మస్టర్లు తప్పనిసరి చేస్తూ నిబంధన తీసుకొస్తున్న క్రమంలో యాజమాన్యానికి ఎఐటియుసి యూనియన్ మద్దతుగా ఉండి కార్మికులను మోసం చేస్తున్నదని అసత్య ప్రచారం చేస్తున్న సంఘాలను కార్మికులు నమ్మవద్దని వారు పేర్కొన్నారు. డిమాండ్లను యాజమాన్యం త్వరగా స్పందించి పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కార్మికులందరు ఆందోళనలకు, అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉండాలని వారు కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు సంకె అశోక్, మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, ఆకునూరి శంకరయ్య, దొంత సాయన్న, ఎం. చక్రపాణి, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, సయ్యద్ సోహేల్, చెప్యాల భాస్కర్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, గొడిశల నరేశ్, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి!

జూలపల్లి,ప్రభాతవార్త:

సిఐటియు జూలపల్లి మండల జనరల్ బాడీ సమావేశం!! కాచాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.జ్యోతి హాజరయ్యారు. నవంబర్ 15,16 తేదీలలో కార్మిక వర్గ పోరాటాల సారధి సిఐటియు జిల్లా మహాసభ పెద్దపల్లి ఎంబి గార్డెన్ లో జరగబోతున్నాయని ఈ మహా సభలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఎస్. వీరయ్య,భూపాల్!!పాల్గొంటారని,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.గత మూడేళ్ల కాలంలో కార్మికుల ఉద్యోగుల సమస్యలపై చేసిన పోరాటాలను సమీక్షి ంచుకొని భవిష్యత్తు పోరాటాలను ఈ మహాసభలో రూపొందించుకుంటామని అన్నారు. సిఐటియు మహాసభలను జూలపల్లి మండలంలోని కార్మికులు ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో !!అంగన్వాడి నాయకులు ఎం.హేమ,బి.ఉమారాణి,రాజ నరసమ్మ, అరుణ, వేల్పుల భాస్కర్,రెడ్డి మల్ల నాగేశ్వర్,ముంజం, సూర్యానందం, మహంకాళి రాజయ్య,పెద్ద అంజయ్య,కొండయ్య ు




## కరాటే మాస్టర్‌కు సన్మానం



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ మాస్టర్ భూపల్లి మొగిలిని సన్మానించారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న ఆల్ ఇండియా కరాటే టోర్నమెంట్ సందర్భంగా చీఫ్ గెస్ట్‌గా పాల్గొన్న సినీ నటుడు సుమన్ కరాటే మాస్టర్ భూపల్లి మొగిలికి శాలువా కప్పి, మెమోంటోను అందించి సన్మానించారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇస్తున్న చేస్తున్న కృషి మాస్టర్ భూపల్లి మొగిలిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ పోతారం గ్రామ నూతన కమిటీ ఎన్నిక



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని పోతారం గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ కమిటీ ఎన్నిక ఇన్‌చార్జి బియ్యని శివ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నెత్తెట్ల కిరణ్, ఉపాధ్యక్షులుగా ఇట్టం రమేష్, ప్రధానకార్యదర్శిగా తమ్మిశెట్టి రాజు, కార్యదర్శిగా గోనెల సంతోష్, కోశాధికారిగా పులిగంటి వరప్రసాద్, అధికార ప్రతినిధిగా బత్తుల శంకర్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా జంగపెల్లి రాజ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా గుజ్జుల కార్తీక్, బత్తుల అభిలాష్, కట్ల హరీష్, నెత్తెట్ల సుధాకర్, శనిగరపు శ్రీకాంత్, బండ బాలాజీ, చల్ల సంతోష్, కట్ల పవన్, ముశ్కే రామకృష్ణ, ఉప్పు నవీన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్ర మల్లయ్య, సీనియర్ నాయకులు చెలుకల జితేందర్, బండ సమ్మయ్య, నెత్తెట్ల కొమురయ్య, బత్తుల రాజయ్య, చెలుకల ఓదెలు, నర్ర రాజేష్, జంగిటి తిరుపతి, చెలుకుల కిషన్, చెలుకల నరేందర్, వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు నరేష్, అనిల్, కుమార్, రమేష్, ఒల్లేపు కుమార్, ఉప్పు కుమార్, శ్రావణ్ తదితరులున్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రం సందర్శన

*వేములవాడ రూరల్ ప్రభాతవార్త*

వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అనుపురం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరితో కలిసిసందర్శించడంజరిగిందిరైతులు రాజును చేస్తా అన్న ఈ ప్రభుత్వం దాదాపు నెల రోజులుగా వడ్ల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఎంతో ఇబ్బంది పడుతున్నటువంటి రైతులను ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఎన్నికల పైన దృష్టి పెట్టి అకాల వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న రైతులను పట్టించుకోకుండా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంవహిస్తూఉన్నది అని అన్నారుఈ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాము నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి అని నష్ట పరిహారం చెల్లించాలిఅని వెంటనే వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదిక నా కొనుగోలు చేయాలి, ఎలాంటి ఆంక్షలు లేకుండా డబ్బులు చెల్లించాలి లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



ఎర్రం మహేష్ ,రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జింక అనిల్ ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోనె భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్ ,గుండెకార్ల లక్ష్మణ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సంతోష్ యాదవ్ ,యువ మోర్చా అధ్యక్షుడు నాంపల్లి అరవింద్, ఉపాధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్, తిప్పవేణి రాజు, కార్యదర్శి సంజీవరెడ్డి, అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్, నాయకులు చల్ల నర్సయ్య, చింతకుంట నరసయ్య, ఎర్రం రమేష్, ఎర్రం లక్ష్మీనర్సు, పేరంగాని మల్లేశం, మర్రిపెద్ది వికాస్ కంసాని రాము , బొల్లు తిరుపతి, దామోదర్ రెడ్డి, ఊరడి రవి , బొల్లుచిన్న తిరుపతి యాదవ్, పడిగేలా మధు మరియు రైతులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## మత్స్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*.ప్రభాత వార్త కోనరావుపేట*



మత్స్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని మచిన్ చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆరు లక్షల 70 వేల విలువ గల చేప పిల్లలు పంపిణీ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటారని ప్రభుత్వం 6 గ్యారంటీలు అందజేసిందని గత ప్రభుత్వం చేయలేని పని ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి. మార్కెట్ డైరెక్టర్ మాందల లింబయ్య. ప్రభాకర్ రెడ్డి. మాజీఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి. జిల్లా ఉపాధ్యక్షులు అంబటి శేఖర్ నాయకులు ముదాం ప్రదీప్ రాసరవీందర్ రెడ్డి తోట మల్లేశం. కాశీరాం లింబయ్య.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం

*చందుర్తి నవంబర్ 8 ప్రభాతవార్త*



శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంట్రాక్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎస్సై రమేష్ అన్నారు, చందుర్తి మండలం రామారావు పల్లి గ్రామంలో శనివారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ ( మీకోసం పోలీస్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలు, సామాజిక సమస్యలు, సైబర్ నేరాల నేరాల నియంత్రణ కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఏపీకే యాప్ల ద్వారా జరిగే మోసాలకు ఎవరూ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, తెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం వలన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు మోసగాళ్లకు వెళ్లిపోతున్నాయన్నారు, ఫోన్ ద్వారా ఓటీపీ లు అడిగే వారు, బ్యాంకు ఉద్యోగులమని చెప్పే మోసగాళ్లపై నమ్మకం ఉంచవద్దని, ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా యాప్‌ల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు, యువత గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు, ఇవి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని దెబ్బతీసేలా చేస్తాయని హెచ్చరించారు. విద్య, ఉపాధి వైపు దృష్టి పెట్టి సక్రమమైన మార్గంలో ముందుకు సాగాలని కోరారు, గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సామాజిక సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించుకోవాలన్నారు. డయల్ 1930, 100 కాల్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందండ

*వేములవాడ టౌన్, ప్రభాతవార్త*



రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

*కొనరావుపేట ప్రభాతవార్త*



కొనరావుపేట మండల కేంద్రంలో శనివారం సిఎం రేవంత్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మాందాలలింబయ్య ప్రభాకర్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి ప్రదీప్ రాస రవీంద రెడ్డి, కాశీరామ్ తోట మల్లేశం బోయిని లింబయ్య తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

*చందుర్తి అక్టోబర్ 8 ప్రభాతవార్త*



హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎర్రగడ్డ 74వ బూత్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరేలా పార్టీ కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనలు, మార్గదర్శకాలు ప్రజలకు చేరేలా కట్టుబడి ఉన్నామని న్యాత నవీన్ కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఉచిత బస్సు, సన్నబియ్యం, రుణ మాఫీ, మహిళా శక్తీకరణ, మహిళలకు క్యాంటీన్లు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ప్రతి గడపలో ప్రజలతో మమేకమై ఎదుర్కొంటున్న సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈనెల 11 తేదీన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి, జూబ్లీహిల్స్ నుండి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ లు అందుకున్న అక్క చెల్లెళ్లకు సన్మానం

*చందుర్తి నవంబరు 8 ప్రభాత వార్త*



ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు చదువులో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ లు అందుకోగా శనివారం బిజెపి నాయకులు సన్మానించారు. చందుర్తి మండలం లింగం పేట గ్రామానికి చెందిన కాదాసు సుగుణ లింబరాజం కుమార్తెలు నర్మద, నీరజ అనే ఇద్దరు అక్క చెల్లెలు అగ్రహారం కళాశాలలో 202022 విద్యా సంవత్సరంలో తెలుగులో ఎంఏ పూర్తిచేశారు. నర్మద ఎం ఏ తెలుగులో హైయెస్ట్ మార్క్స్, ఆధునిక కవిత్వం, వ్యాకరణం భాష చరిత్ర, ఆధునిక సాహిత్య విమర్శ అనే అంశంలో నాలుగు బంగారు పతకాలు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. నీరజ జానపద విజ్ఞానం అనే అంశంలో అత్యధిక మార్కులు సాధించారు. కరీంనగర్ శాతవాహన యూని వర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అక్కాచెల్లెళ్లిద్దరూ బంగారు పతకాలను అందుకోగా బిజెపి నాయకులు కొక్కుల నరేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు శాలువాలతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, కర్రె రాకేష్, రమేష్, ఈగ శ్రీధర్, శ్రీనివాసరావు ఉన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తుందని,సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు చేరుతున్నాయని అందుకు ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శనివారంనగరంలోని తెలంగాణ చౌరస్తా వద్ద వారి ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో సంస్కరణలకు మారుపేరు అల్ఫోర్స్ అని ప్రశంసిస్తూ, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తున్నదని తెలిపారు. వివిధ రంగాలలో ప్రశంసనీయమైన అభివృద్ధి నమోదు చేస్తుందని అన్నారు. ఇతర రాష్ట్రాలకు దీటుగా అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు.వారి సామర్థంలో తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో, క్రీడారంగంలో పైచేయి సాధిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. వివిధ విద్యా సంస్థలను ముఖ్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పడం చాలా గొప్ప విషయమని చెప్పారు.అన్ని శాఖల వారిని చక్కగా సమన్వయ పరుస్తూ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తూ సకాలంలో అందరికీ అభివృద్ధి ఫలాలు అందే విధంగా అహర్నిశలు కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. యువతకు పెద్దపీట వేస్తూ, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మరోసారి చాలా స్ఫూర్తిదాయకమైనదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, వివిధ విభాగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపులుమద్యంతో రాత్రి వరకు దాబాల నిర్వహణ

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు నర్సింగాపూర్ జాబితాపూర్ లక్ష్మీ మ్రపూర్ అంతర్గాం గ్రామాల తో పాటు పలు గ్రామాలలో దాబాలు బెల్ట్ షాపులు పుట్టగొడుగుల పుట్టుకొస్తూ యదేచ్ఛగా మద్యం దందా జోరుగా కొనసాగుతూ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.దాబాలు బెల్ట్ షాపులు అనధికారిక మద్యం కేంద్రాలుగా మారి పచ్చని పల్లెల్లో చిచ్చు లు పెడుతున్నాయని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పొద్దంతా వ్యవసాయ పనులు,కూలీ పనులు చేసి సంపాదించిన డబ్బులను దాబాలు బెల్టు షాపుల లో ఖర్చు పెడుతూ చిత్తుగా తాగేసి ఘర్షణలు పడుతున్నారు.రోజు కూలిగా సంపాదించిన డబ్బుంత మద్యంపై వెచ్చించడంతో కుటుంబాలను వీధిన పడుతున్నాయి. కొందరు కిరాణా దుకాణాలు పేరుతో లోపల మద్యం వ్యాపారం చేస్తూ గ్రామాల్లో పగలు రాత్రి అని తేడా లేకుండా బెల్ట్ షాప్ లో వద్ద నిత్యం జనాలతో పండుగ వాతావరణంలా కనపడుతూ వైన్ షాపులో దొరికే అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉంచుతూ అధిక ధరకు విక్రయిస్తున్నారు .దీంతో గ్రామాల్లో యువత మద్యానికి బానిసై పెడదారి పడుతున్నారు ప్రతి గ్రామంలో రెండు నుండి మూడు మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో విచ్చలవిడిగా మద్య అమ్మకాలు చేస్తూ గ్రామాల్లో ఘర్షణ కారణమవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు ముఖ్యంగా యువత పూర్తిగా మద్యం మత్తులో బానిసలై తమ భవిష్యత్తుని కోల్పోతూ నారని స్థానికంగా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాలలో దాబాలు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తూ రాత్రి వరకు దాభాలు నిర్వహించడంతో రాత్రి వేళలో మద్యం సేవించి యువకులు అధిక స్పీడ్ తో వాహనాలతో వెళ్లడం ఘర్షణలు పడడం జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు ఇప్పటికైనా ఈ అక్రమ దాబాల బెల్ట్ షాపుల నిర్వహణ పై ఎక్సైజ్ శాఖ సంబంధిత అధికారులు స్పందించి దాబాలు బెల్ట్ షాపులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





# నారాయణ విద్యాసంస్థల జోనల్ స్పోర్ట్స్ మీట్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నారాయణ ప్రీమియర్ లీగ్-జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించినట్లు ఒక ప్రకటనలో శనివారం స్కూల్ యాజమాన్యం పేర్కొంది.ఈ క్రీడాల్లో ఆరు జిల్లాలకు చెందిన నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. క్రీడా రంగంలో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ, క్రమశిక్షణ, జట్టు భావనను ప్రోత్సహించే లక్ష యంతో ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యతో పాటు క్రీడలూ విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ఏజీఎం అన్నం చైతన్య రావు, సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది. చైతన్య రావు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఆరు బ్రాంచుల ప్రిన్సిపల్స్, అకడమిక్ డైరెక్టర్స్, టీచర్స్,విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు...



## రేషన్ బియ్యం లో రాళ్లు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని వచ్చునూరు గ్రామంలో రేషన్ బియ్యంలో ఇసుక, రాళ్లు కలిసివచ్చిన ఘటన గ్రామంలో కలకలం రేపుతోంది.గ్రామానికి చెందిన ఉప్పులేటి శంకర్ రేషన్ దుకాణంలో బియ్యం తీసుకువచ్చి అన్నం వండుతుండగా, అందులో ఇసుక రాళ్లు కనిపించడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు.తాను సరిగ్గా అన్నం వండానని, కానీ తినేటప్పుడు పంటికింద రాళ్లు తగలడంతో అనుమానం వచ్చి పరిశీలించగా బియ్యంలో అధిక మోతాదులో ఇసుక రాళ్లు ఉన్నాయని శంకర్ తెలిపారు.ఈ విషయాన్ని గ్రామంలోని వడ్లకొండ లచ్చవ్వ, ఉప్పులేటి లచ్చవ్వ లకు తెలియజేయగా, వారు కూడా రేషన్ బియ్యం నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేశారు.తరువాత రేషన్ డీలర్‌ను ప్రశ్నించగా, "నేను ఏమి చేయలేను" అంటూ నిరక్ష య్లంగా సమాధానం ఇచ్చినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంలో ఇలా రాళ్లు రావడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది.శంకర్‌కే ఇలాంటి బియ్యం వచ్చిందా? లేక గ్రామంలోని ఇతరులకు కూడా ఇదే పరిస్థితా? అనే విషయం మాత్రం ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది.గ్రామస్థులు ఈ ఘటనపై అధికారులు తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## జమ్మికుంటలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఘనంగా విగ్రహా ప్రతిష్ట..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

జమ్మికుంట పట్టణంలోని ముక్కోటి దేవాలయాల వరుసలో మరో గురుదేవుల ఆలయం చోటు సంపాదించుకుంది. జమ్మికుంట పట్టణంలోని విశ్వ బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో పట్టణ నడిబోడ్డున నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శనివారం దివ్య ముహూర్తంలో శ్రీ గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ శ్రీశ్రీశ్రీ వీరబ్రహేంద్రస్వామి మంత్రశిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ జగత్ మహా మునీశ్వరస్వామి పీఠాధిపతులు శ్రీ బసవత్తుల రాజమౌళిశ్వరస్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య ఉదయం 5గంటల నుండే సుప్రబాతం, విశ్వకర్మ ఉపనిషత్, పారాయణం, గోపూజ, పంచవల్లవ, తోరణాలంకరణ, గణపతిపూజ, పుణ్యవచనం, దీక్ష కంకణాదరణ, యజ్ఞోపవీత దారణ, అంకుర్పారణ, విశ్వజ్యోతి ప్రజ్వలన, పంచ బ్రహ్మ, మరిచాయని నవబ్రహ్మ, యోగిని, ఏకాశిత, వాస్తుక్షేత్రపాలిత, సర్వతో భద్రాద్రి, మంటపారాదన, అగ్ని ప్రతిష్ట, తీర్థ గోష్టి కార్యక్రమాలు నిర్వహించగా, సాయంత్రం పంచామృతాభివాసం, పంచవర్ణపూజ, యంత్రపూజ, అష్టోత్తర ధ్వశాక్షర మంత్ర హవనం, బలిహారణ, కార్యక్రమాలు బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్న సమయంలో చిట్టోజు రజిత శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకార రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు విశ్వకర్మ కార్పేంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జూపాక శ్రీనివాస్ మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు సురాచారిలతో పాటు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు వందల సంఖ్యలో దంపతులు పూజల కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మల్లన్న సన్నిధిలో సీఎం, ఎమ్మెల్యే ల జన్మదిన వేడుకలు.

ఓదెల,(ప్రభాతవార్త):

ఓదెల మండల తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయాల్లో ఒకటి పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రం ఒకటి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు జన్మదినం వేడుకలు పురస్కరించుకొని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య అలాగే సింగిల్ విండో చైర్మన్ అల్ల సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రధాన అర్చకులు డి వీరభద్రయ్య బృందం ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు అదేవిధంగా కస్తూర్బా పాఠశాలలో అలాగే మోడల్ స్కూల్ విద్యార్థులకు, బీసీ హాస్టల్ విద్యార్థులకు అరటి పండ్లు, స్వీట్లు ,బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా చీకట్ల మొండయ్య ,ఆళ్ల సుమన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా



పెద్దపల్లి ఎమ్మెల్యే మన ప్రియతమ నాయకుడు చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుక సందర్భంగా వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు వారి జన్మదిన సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో, బీసీ హాస్టల్ లో, మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు పండ్లు స్వీట్లు బిస్కెట్స్ పంపిణీ చేశామని వారన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి మాజీ మండల వైస్ ఎంపీపీలు పిట్టల రవికుమార్, అంబాల కొమురయ్య, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి,చోప్పరి సారమ్మ రాజయ్య, బోడకుంట శంకర్, దొడ్డే శారద శంకర్, మాజీ సర్పంచులు ఢిల్లీ శంకర్,పడాల రాజు, ఆలయ కమిటీ డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి, తీర్థాల రాజార్నా, జంగ కొమురయ్య, ఉప్పుల శ్రావణ్ కుమార్, గంట రమేష్, జీలుక రవీందర్, తాళ్లపల్లి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు చింతం కుమారస్వామి,బొంగోని శ్రీనివాస్ గౌడ్,నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,బైరి రవి, కంకణాల భాస్కర్ రెడ్డి, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, మద్దెల గట్టు యాదవ్, జాగిరి అంజి గౌడ్, కోడం శ్రీనివాస్, గుంటి సదయ్య, తీర్థాల వీరయ్య, వంగ రాయమల్లు, వంగ శ్రీనివాస్, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు,మార్క సతీష్, మీనుగు సంతోష్, కొండ్ర లక్ష్మణ్, రేగుల సదనందం, రాచర్ల రమేష్, రాచర్ల రాకేష్, చింతల పరుశురాం, గాజుల శివశంకర్,ఉదయ్ శ్రీనివాస్ కుమార్ నరేష్ ,సదానందం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం , ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా అన్నదానం



సుల్తానాబాద్, ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక మున్సిపల్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, దామోదర్ రావు, పన్నాల రాములు, పడాల అజయ్ గౌడ్, కల్లేపల్లి జానీ, రాజయ్య, రాజు, రఫీక్, తిరుపతి, అంతటి సాగర్, అంతటి లక్ష్మణ్, మోబిన్, అంతటి అభినవ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## .. ఘనంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు జన్మదిన వేడుకలు



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అని పలువురు నాయకులు అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు జన్మదిన వేడుకలను శనివారం పెద్దపల్లి పట్టణంతోపాటు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి జండా వద్ద మస్రత్ ఆధ్వర్యంలో అల్పాహారం, బూతగడ్డ సంపత్ ఆద్వర్యంలో అన్నదానం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ ఆధ్వర్యంలో స్ఫూర్తి దివ్యాంగుల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కళబోయిన మహేందర్, మండల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. భూషణవేన సురేష్ గౌడ్, సందనవేణ రాజేందర్ యాదవ్, , బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, దొడ్డుపల్లి జగదీష్,పొగల శ్రీకాంత్, సుదమల్ల అమ్రేష్, గంగుల వెంకటేష్, మసూద్, దాడి స్వామి, ముత్యాలు అనిల్, కర్ర నరేష్, గన్నమనేని తిరుపతి రావు, కొమ్మి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లిలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎంచర్ల తిరుమలేష్, పేర్క ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎలబోతారం శంకర్, సుకుర్, దబ్బేట అనిల్, చాట్ల నరేష్, చెరుకు విద్యాసాగర్ రెడ్డి, కెక్కర్ల సతీష్, కలవేన సంపత్, కొబెరి సతీష్, సంతోష్, సిపిఐ నాయకుడు లెనిన్ పాల్గొన్నారు. పెద్దకల్వలలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెగడ రమేష్, అడిచర్ల రమేష్, ఆర్కుటి సంతోష్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి...

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవా

ఖమ్మం అర్బన్ మండలంలోని కైకొండాగూడెం గ్రామానికి చెందిన తూము గోపి (24) విద్యుత్ షాక్ తో శనివారం మృతి చెందాడు.మండలంలోని బారుగూడెం గ్రామంలో విద్యుత్ పని చేసేందుకు కాంట్రాక్టర్ తురక వేణు కూలీకి మాట్లాడుకుని వేణును తీసుకెళ్లారు.బారుగూడెం గ్రామంలో విద్యుత్ ఎల్ సీ తీసుకొని వేణు విద్యుత్ స్తంభం ఎక్కి పనిచేస్తుండగా విద్యుత్ అధికారుల నిరక్ష్యం వల్ల కరెంటు షాక్ కు స్తంభంపై నుంచి గోపి కిందపడ్డాడు.తీవ్ర గాయాల పాలైన గోపిని ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి వేణు మృతి చెందినట్లు తెలిపారు.మృతుని భార్య యమున ఫిర్యాదు మేరకు నిరక్ష్యంగా పనులు చేయించుకొని తన భర్త మరణానికి కారణమైన కాంట్రాక్టర్ తురక వేణు,లైన్మెన్ గంగవరపు శ్రీనివాస రావు, ఏఈ సిద్దం వెన్నెలపై మృతిని

## సింగరేణి సూపర్ బజార్‌ను సందర్శించిన జిఎం



గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని సింగరేణి సూపర్ బజార్‌ను ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. సూపర్ బజార్‌లో స్టాక్ గోడౌన్, వస్తువుల విక్రయాలు, కౌంటర్‌లో కొనుగోలు జరుగుతున్న విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలాగే ప్రతి రోజు ఎంత అమ్ముడవుతున్నది, రోజు వారి లాభాలు ఏ విధంగా ఉంటున్నాయనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. జిఎం వెంట ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ సెక్రటరి ఆరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సూపర్ బజార్ డిఎం తిరుపతి, డివైపిఎం వేణు, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

## కస్తూరిబా పాఠశాలను సందర్శించిన పోలీసులు.

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కస్తూర్బా పాఠశాలలో శనివారం పోత్కపల్లి ఏఎస్ఐ రత్నాకర్ తో పాటు పోలీసులు సందర్శించినారు ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో భోజన వసతి ఇతర సదుపాయాలపై తనిఖీ చేసి విద్యార్థు లకు ఉండవలసిన తగు జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు ఏఎస్ఐ రత్నాకర్ తో పాటు పోలీస్ కానిస్టేబుల్స్ శంకర్, శివశంకర్, హరీష్ లో ఉన్నారు

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి.

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం జిలకుంట గ్రామస్తుడైన దండు రాజు తండ్రి లక్ష్మయ్య 47 సంవత్సరాలు కులం రజక వృత్తి ,హమాలి పనిచేస్తూ జీవిస్తుంటాడు రాజు అనే వ్యక్తి మద్యానికి బానిసై తేదీ 7 నవంబర్ 2025 మధ్యాహ్నం ఒంటిగంటకు అదే మత్తులో గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం ఎంజీఎం వరంగల్ ఆస్పత్రికి తీసుకెళ్లాగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం చనిపోయాడని అని అతని భార్య దండు రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఏఎస్ఐ కిషన్ తెలిపినారు

## సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి.



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ డిమాండ్ చేశారు. పెండిరగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్‌తో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆర్జీ 2 జిఎం ఆఫీస్ ముందు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిఎంకు 10 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి, పాత విధానంలోనే ఇన్వాలిడేషన్ నిర్వహించాలని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, సింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పతకంను అమలు చేయాలని, అలవెన్స్‌లపై విధించే ఆదాయ పన్నును కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలని, తదితర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నారావు, బి.శాంసన్, ఎ.రవికుమార్, బుర్ర తిరుపతి, కోండ్ర సత్యనారాయణ, ఎం.మహేందర్, బి.రాజు, ఎస్.శంకర్, కె.కుమారస్వామి, టి.రాజసాగర్, నారాయణ, లక్ష్మణ్ తదితరులున్నారు.

## ఘనంగా 130వ ప్రపంచ రేడియాలజీ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో 130వ ప్రపంచ రేడియాలజీ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.అంబికా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం మాట్లాడుతూ రేడియాలజీ టెక్నీషియన్స్ సేవలను కొనియాడుతూ భద్రత ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని పేషెంట్లకు అత్యున్నత సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పి.ప్రసన్నకుమార్, విష్ణుమూర్తి, రమేష్ మద్దిలేటి, వి.శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్, సీనియర్ టెక్నీషియన్ సొసైటీ ఆఫ్ ఇండియన్ గ్రాఫర్స్ అసోసియేషన్ తెలంగాణ ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, సీనియర్ టెక్నీషియన్లు బీడీ శాస్త్రి, ముక్తార్ అహ్మద్‌తోపాటు రేడియో గ్రాఫర్స్ బి.మురళీ తదితరులున్నారు.